



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 100, పేజీలు - 08

శుక్రవారం, జులై 9, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## బీజేపీలో బీఆర్ఎస్ విలీన చర్చలు నిజమేనా.?

### నిప్పు లేకుండా పొగ రాదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీల మధ్య విలీన చర్చలు జరుగుతున్నాయని డీల్ ఫైనల్ అయిపోయిందని విస్తృత ప్రచారం ప్రారంభమయింది. గత నాలుగుదు నెలలుగా ఈ తరహా ప్రచారం అంతర్గతంగా సాగుతోంది.కానీ ఎవరూ స్పందించలేదు. ఇప్పుడు ప్రచారం మరింత ఊపందుకుంది. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఖండించారు. ఓ ట్వీట్ ద్వారా వీలైనంత బలంగా విలీనం ప్రచారం కుట్ర పూరిత ప్రచారం అన్నారు కానీ ఆ వాదనలో బలం ఉందని రాజకీయవర్గాలు భావించడం లేదు. బీఆర్ఎస్ పార్టీ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మక నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. అందుకే ఎక్కువ మంది విలీన చర్చలు నిజమేనని అనుకుంటున్నారు.

**కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీలో ఎవరితో చర్చలు జరుపుతున్నారు.?**

గత నెలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారు. కొన్ని కీలక సమావేశాలు ఉన్నప్పటికీ వారు ఢిల్లీలో మకాం వేశారు. దాదాపుగా వారం రోజుల పాటు ఢిల్లీలో ఉన్నారు. ఎవరితో సమావేశమయ్యారో ఎవరికీ తెలియదు. వారు కూడా చెప్పలేదు. వీరి ఢిల్లీ టూర్‌పై కాంగ్రెస్ పార్టీ సెటైర్లు వేసింది. రేవంత్ రెడ్డి అయితే పార్టీని తాకట్టు పెట్టడానికి వెళ్లారని విమర్శించారు. బీజేపీ నేతల కోసం పడిగాపులు పడుతున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శలు గుప్పించారు. అయితే ఈ విషయంలో బీఆర్ఎస్ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇప్పుడు తాజాగా మరోసారి కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీకి వెళ్లారు. ఒక్క రోజు కొంత సేపు కవితతో తీహార్ జైల్లో ములాఖత్ అయ్యారు. మిగిలిన రోజుల్లో ఏం చేస్తున్నారో ఎవరితో సమావేశం అవుతున్నారో స్పష్టత లేదు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హతా వేటు వేయించేందుకు న్యాయనిపుణులతో చర్చిస్తున్నట్లుగా ఓ సారి ఫోటో రిలీజ్ చేశారు. అందు కోసం రోజుల తరబడి అక్కడ ఉండాల్సిన అవసరం లేదు. వీరు బీజేపీ పెద్దలతో రహస్యంగా విలీన ప్రతిపాదనపై చర్చలు జరుపుతున్నారన్న బలమైన సమాచారం బయటకు రావడంతో కొంత మంది నేరుగా ఈ విషయాన్ని ప్రచారం చేస్తున్నారు.

**నిజం కాకపోతే బలంగా ఎందుకు ఖండించలేకపోతున్నారు.?**

బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి విలీనం

6లో

## వక్ఫ్ బిల్లుపై కేంద్రం కీలక నిర్ణయం

### - వ్యతిరేకించిన విపక్షాలు - జేపీసీకి పంపిన కేంద్రం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో 2013 నాటి వక్ఫ్ చట్టాన్ని సవరించడం ద్వారా దేశంలో వక్ఫ్ బోర్డుల నియంత్రణకు ప్రయతిస్తున్న కేంద్రానికి గురువారం గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వక్ఫ్ చట్టాన్ని సవరించేందుకు ఉద్దేశించిన బిల్లును గురువారం మైనార్టీ మంత్రి కిరణ్ రిజిజు లోక్ సభలో ప్రవేశపెట్టారు. దీన్ని ఇండియా కూటమి ముక్తకంఠంతో వ్యతిరేకించింది. మైనార్టీల హక్కుల్ని కాలరాసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ మండిపడింది. దీంతో కేంద్రం వెనక్కి తగ్గింది. కేంద్రం లోక్ సభలో ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించిన విపక్ష ఇండియా కూటమి ఎంపీలు దీనిని "క్రూరమైనది", మతపరమైన "దేశాన్ని విభజించే ప్రయత్నం" అని ఆరోపించాయి. ఇది రాజ్యాంగంపై పద్ధతి ప్రకారం చేస్తున్న దాడి అని విమర్శించాయి. దేశంలో మతాల మధ్య ద్వేషాన్ని, విభజనను తెచ్చే ప్రయత్నమన్నాయి. మహారాష్ట్ర, హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకుని

6లో

## తెలంగాణకు మరో దిగ్గజ సంస్థ

- తెలంగాణకు భారీగా పెట్టుబడులు
- ముందుకొచ్చిన దిగ్గజ సంస్థలు
- హైదరాబాద్‌లో చార్లెస్ స్క్వాబ్ కంపెనీ ఏర్పాటు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలు ప్రముఖ కంపెనీలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమవుతూ బిజీగా గడుపుతున్నారు. ఈ పర్యటనలో భాగంగానే ఆర్థిక కార్యకలాపాల్లో అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన డల్లాస్ లోని చార్లెస్ స్క్వాబ్ కేంద్ర కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. హైదరాబాదులో ఈ సంస్థ టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ చర్చల్లో చార్లెస్ స్క్వాబ్ సంస్థ ఎగ్జిక్యూటివ్స్ డెన్నిస్ హొవార్డ్, రామ బొక్క పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో సంస్థ ప్రతినిధులు జరిపిన చర్చలు ఫలవంతమైనట్లు ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు. భారత్ లో ఈ సంస్థ తొలి టెక్నాలజీ

6లో

## త్వరలో జన్మభూమి 2

- అధికారంలోకి వచ్చాక తొలిసారి భేటీ
- నామినేటెడ్ పోస్టుల లిస్ట్ రెడీ
- టీడీపీ పొలిట్ బ్యూరో కీలక నిర్ణయాలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం దాదాపుగా మూడు గంటల పాటు సాగింది. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ఇందుకు సంబంధించిన జాబితా రెడీ అవుతోందని చంద్రబాబు తెలిపారు. అలాగే జన్మభూమి-2 కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఎవరికీ అన్యాయం జరగకుండా జిల్లా యూనిట్?గా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన వారికే నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నిర్ణయించారు. పార్టీ కోసం కష్టపడిన వారి జాబితా చంద్రబాబు వద్ద ఉంది అందరి మన్ననలు పొందేలా నామినేటెడ్ పోస్టుల జాబితా ఉంటుందని చంద్రబాబు స్పష్టం

6లో

## సుంకిశాల ప్రాజెక్టు పాపం బీఆర్ఎస్‌దే

- రిటైనింగ్ వాల్ కూలడంపై భట్టి విక్రమార్క

6లో



## రాంగ్ రూట్‌లో వెళ్తే జైలుకే

- కఠిన చర్యలకు సిద్ధమైన హైదరాబాద్ పోలీసులు

6లో



## చంద్రబాబు స్వార్థం కోసం ఏమైనా చేస్తారు

### - దుర్మార్గ వ్యక్తితో యుద్ధం చేస్తున్నామన్న జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** "చంద్రబాబుకు న్యాయం, ధర్మం రెండూ లేవు. తన స్వార్థం కోసం ఏమైనా చెబుతాడు చేస్తాడు. అలాంటి దుర్మార్గ వ్యక్తితో మనం యుద్ధం చేస్తున్నాం. విలువలు, విశ్వసనీయతే మనకు ఎప్పుడూ బలం" అని వైఎస్ జగన్ అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నర్సీపట్నం, పెందుర్తి, పాయకరావుపేట నియోజకవర్గాలకు చెందిన ఎంపీటీసీ, జడ్పీటీసీలతో మాజీ సీఎం జగన్ సమావేశం అయ్యారు. తొలుత నర్సీపట్నం నియోజకవర్గ పార్టీ ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్, ఆ తర్వాత పెందుర్తి, పాయకరావుపేట నియోజకవర్గాల పార్టీ ప్రతినిధులతో మాట్లాడారు.

**- టీడీపీకి మెజార్టీ లేకున్నా పోటీ**

"ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ ఉంది. మన పార్టీ నుంచి 600కు పైగా జడ్పీటీసీలు, ఎంపీటీసీలు ఉంటే, అదే తెలుగుదేశం నుంచి గెల్చిన వారు 200కు పైబడి మాత్రమే ఉన్నారు. మనకు వాళ్లకు మధ్య 387 స్థానాల తేడా ఉంది. అంత తేడా ఉన్నప్పుడు మామూలుగా సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అక్కడ పార్టీ నుంచి అభ్యర్థిని పెట్టకూడదు. కానీ, అక్కడ టీడీపీ పోటీ చేస్తోంది అంటే

6లో

## అడవులను నరికి స్మగ్లింగ్ చేసేవారు హీరోలు

### - ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు

- సినిమాలపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు
- అల్లు అర్జున్‌ను ఉద్దేశించేనంటూ సోషల్ మీడియాలో కామెంట్లు

అమరావతి / బెంగుళూరు (ప్రశ్న న్యూస్) ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం సినిమాల పరిస్థితి ఇదీ అంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఏనుగుల సమస్యపై చర్చించేందుకు కర్ణాటక వెళ్లిన పవన్ కళ్యాణ్ బెంగళూరులో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను కలిశారు. కుంకీ ఏనుగులను ఏపీకి తీసుకువచ్చే విషయమై సీఎంతో చర్చించారు. అనంతరం కర్ణాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ బి ఖండ్రేతో పవన్ సమావేశమయ్యారు. ఈ సమావేశం

6లో



## జీఎస్టీ కుంభకోణం కేసులో కీలక పరిణామం

### - మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ కు సిఐడి నోటీసులు.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జీఎస్టీ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరికి నోటీసులు ఇచ్చేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. కొద్ది రోజుల్లోనే వీరికి నోటీసులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మొదట ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు చేపట్టారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ కేసును సిఐడి కి అప్పగించింది. సిసిఎస్ నుంచి ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులకు కీలక

6లో



## చరిత్ర సృష్టించిన భారత హాకీ జట్టు

### - ఇండియా ఖాతాలో వరుసగా రెండో కాంస్యం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత హాకీ జట్టు చరిత్ర సృష్టించింది. వినేశ్ ఫొగాట్ అనర్హత వేటుతో తీవ్ర నిర్వేదంలో మునిగిపోయిన భారత క్రీడాభిమానులకు స్వాంతన కలిగించింది. కాంస్య పతక పోరులో స్పెయిన్‌ను చిత్తు చేస్తూ వరుసగా రెండో పతకాన్ని భారత్‌కు అందించింది. కెప్టెన్ హర్మన్ ప్రీత్ అద్భుత ఆటతీరుతో అలరించిన వేళ భారత్ పతకాల సంఖ్య నాలుగుకు పెరిగింది. ఈ మ్యాచ్‌లో హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్‌కు స్పెయిన్ గట్టి పోటీ ఇచ్చింది. తొలుత 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే అద్భుతంగా పుంజుకున్న భారత జట్టు రెండు పెనాల్టీ కార్నర్‌లను గోల్స్‌గా మలిచి ఆధిక్యంలోకి వెళ్లింది. తొలి క్వార్టర్‌లో స్పెయిన్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లగా రెండో క్వార్టర్‌లో ఒక గోల్

6లో



# అభివృద్ధి కొరకే పార్టీ మార్పు

## - చేరికల పర్వం సాగుతోంది ఇలా



ధర్పల్లి( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల సొసైటీ చైర్మన్ తో పాటు తొమ్మిది మంది డైరెక్టర్లు కలిసి కాంగ్రెస్లో చేరిన ధర్పల్లి సొసైటీ పాలకవర్గం ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి పాలకవర్గం, చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ చైర్మన్ చిన్నారెడ్డి అలియాస్ మల్లికార్జున్, వైస్ చైర్మన్ గున్నయ్య, డైరెక్టర్లు మాలావత్ బాలు, నౌసి, సాలేహా బేగం, పెంద ప్రేమలత, సభవత్ విట్టల్, రఘు, పోతరాజు వీరితోపాటు ధర్పల్లి కాంగ్రెస్ నాయకులు మనోహర్ రెడ్డి, చెలిమెల నరసయ్య, చెల్మేల శ్రీనివాస్, సురేందర్ గౌడ్, చెలిమేల గంగాధర్, లోక్కిడి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# డీఐ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలి

**బాధిత మహిళలకు నష్టపరిహారాన్ని చెల్లించాలి.**

**అదనపు కలెక్టర్ కు వినతిపత్రాన్ని సమర్పించిన బీఎస్పీ నాయకులు**



గద్వాల (ప్రశ్న న్యూస్) షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం పేరుతో దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు డిమాండ్ చేశారు.అదే విధంగా ఈ ఘటనకు కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం నైతిక భాద్యత వహించాలన్నారు.కేవలం సస్పెండ్ చేసి, అటాచ్ చేస్తే భాధిత మహిళకు న్యాయం చేసినట్టు కాదన్నారు.భాధితురాలు ఎస్సీ కాబట్టి అతని పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలన్నారు.బీఎస్పీ రాష్ట్ర కమీటీ ఆదేశాల మేరకు పలు డిమాండులతో కూడిన వినతి పత్రాన్ని గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు కు యివ్వడం జరిగిందన్నారు.అనంతరం ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. భాధిత మహిళా యొక్క ఆత్మగౌరవంకి భంగం కలిగించి అవమాన పరిచి చిత్రహింస లు పెట్టడం జరిగింది కాబట్టి ఆయనపై అట్టెంప్ట్ మర్డర్ కేసు మరియు మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు.అదేవిధంగా బాధిత దళిత మహిళకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఓ పోలీస్ అధికారి భాధిత మహిళను హింసిస్తే మరో పోలీస్ అధికారి విచారణ చేయడం వలన పారదర్శకత లోపిస్తుందన్నారు.కాబట్టి నిష్పక్షపాతంగా విచారణ జరుగలంటే హై కోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తిచే విచారణ జరుపలన్నారు. బాధిత మహిళ మరియు కుటుంబానికి న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు జీ.మణికుమార్,మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్,ఆకేపోగు బీసన్న పాల్గొన్నారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

## కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను,

# నడవడికను గమనించాలి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.ఇది అత్యంత అమానుష చర్యని,తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపినారు.ర్యాగింగ్ చేయడం నేరమని,ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు. విద్యార్థులు సీనియర్స్,జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని సూచించారు.ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు,వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు.

సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్లు ఆదేశించినప్పటికీ, ఫ్రెషర్లు తమ ఇష్టానికి వ్యతిరేకంగా ఏదైనా చేయడం మానుకోవాలి, విద్య సంస్థల యజమానులకు పిర్యాదు చేయాలని అన్నారు.ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కోరారు.ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి పోలీసు సహాయం పొందవచ్చు అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని, యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని,పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించడం జరిగినదని తెలిపినారు. యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని తెలిపినారు.ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అన్నారు.

# ఎస్సీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి

## - బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం

## ఎదుట బీజేపీ ధర్నా





కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బీజేపీ ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్‌ల పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ప్రజాగర్జన సభలో ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్వోకు మెమోరండం అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా రూ. 12 లక్షలు ఇవ్వాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇందిరమ్మ పథకం ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతం పెంచాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, షెడ్యూల్ కులాల వారికి మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రూ. 750 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికై సబ్సిడీ రుణాలు కోసం రూ. 1000 కోట్లు కేటాయించాలని, అంతేకాకుండా ఎన్నికల సమయంలో 12 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాచుపల్లి మండల కార్యాలయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ధర్నా నిర్వహించి అనంతరం అధికారులకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ మన్నెం విజయలక్ష్మి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, కన్వీనర్ డాక్టర్ రాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, ఐటీ సెల్ కన్వీనర్ కళ్యాణ్ చక్రవర్తి, నిజాంపేట్, ప్రగతి నగర్, బాచుపల్లి అధ్యక్షులు బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు, జిల్లా నాయకులు రచ్చ చక్రధర్, రవియాదవ్, శేషారావు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు కాసాని నరసింహ ముదిరాజ్, బాచుపల్లి ప్రధాన కార్యదర్శులు శివ ప్రసాద్, అశోక్ నాయక్, ప్రగతి నగర్ ప్రధాన కార్యదర్శి మైలారం అశోక్, సాయి, కృష్ణారెడ్డి, సెల్ కన్వీనర్ సురేస్, ఎస్సీ మోర్చా బాచుపల్లి అధ్యక్షుడు దినేష్, సుధాకర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, మదన్ గౌడ్, స్థానిక బిజెపి నాయకులు, యువకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

# ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక







నూగూరు వెంకటాపురం(ప్రశ్న న్యూస్ ) ప్రపంచ ఆదివాసి దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించేందుకు, ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాటు లు నిర్వహించారు. ఈ మేరకు ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ కొమరం భీం విగ్రహాల కు పూలమాలలు వేసి, ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాటు లు నిర్వహించారు. డోలి ,ఇతర ఆదివాసి సాంప్రదాయాలు తో, ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు కావించారు. ఈ మేరకు ఆదివాసి సంఘాలన్నీ వారం రోజులు ముందుగానే సమావేశాలు నిర్వహించి, ఏర్పాట్లను చకచకా నిర్వహించారు. భద్రాచలం నియోజకవర్గం ఫిఫ్త్ షెడ్యూల్డ్ ఏరియా అయినా వెంకటాపురం, వాజేడు మండలాల లో ఆదివాసి దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన ఉత్సవాలు జరుపుకోవాలని, ఆదివాసి సంఘాలు ఆదివాసి సోదరులకు, కుటుంబాలకు పిలుపునిచ్చారు.

## ప్రజల ప్రాణులతో చెలగాటం ఆడుతున్న

# రమ్య హాస్పటల్ ని సీజ్ చేయాలి

**వైద్యుల నిర్లక్షంతో భూమి మీదకు**
**రాకుండానే తమ కొడుకు**
**కన్నుమూసాడని ఆగ్రహం వ్యక్తం చేస్తూ**
**మృత శిశువుతో హాస్పిటల్ ముందు**
**బైటాయించి తండ్రి నిరసన వ్యక్తం**
**చేశారు. తమకు న్యాయం చేయాలని,**
**మరొక్కరికి ఇటువంటి పరిస్తితి రాకుండా**
**చూడాలని డిమాండ్ చేశారు**






బోయినపల్లి (ప్రశ్న న్యూస్) బోయిన్ పల్లిలోని రమ్య హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణీ నికిత కడుపులోనే చిన్నారి మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నికిత భర్త అజయ్ మాట్లాడుతూ తన భార్య నికిత గర్భం దాల్చిన నాటి నుండి తన అత్తవారి ఇంటికి దగ్గరలోనే ఉన్నదని రమ్య హాస్పిటల్ లో చూయించు కుంటున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం 8గంటలకు పురిటి నొప్పులతో వచ్చిన నికితను నేటి ఉదయం వరకు పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఉదయం 5గంటలకు ఉమ్మ నీరు విడుదల ఐతే 9గంటలకు ఆపరేషన్ చేశారని ఆరోపించారు. సమయానికి హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోవడం వలననే తన కొడుకు చనిపోయాడని వాపోయారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ శోభా రాణి మాట్లాడుతూ పిర్యాదు అందడంతోనే డీఎంహెచ్ఓ ఆదేశాలతో ఇక్కడికి వచ్చి తనిఖీలు చేసినట్లు తెలిపారు. రికార్డ్స్ ప్రకారం ఐతే ఎటువంటి పొరపాట్లు జరిగినట్లు తెలలేదని అన్నారు. ఐతే త్వరలోనే మరొక్క టీమ్ ఇక్కడికి వచ్చి పూర్తిగా తనిఖీలు చేసి అవసరమైతే హాస్పిటల్ ను కూడా సీజ్ చేస్తామని వెల్లడించారు శోభా రాణి (డిప్యూటీ డీఎంహెచ్ఓ)

# డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలి:జిల్లా ఎస్పీ




గద్వాల్(ప్రశ్నన్యూస్) ప్రజలు ఆపదలో ఉపయోగించే డయల్ – 100 కాల్స్ పట్ల తక్షణమే నిర్ణీత సమయంలో స్పందించాలని , ఏలాంటి ఆలస్యం చేయకుండా సిబ్బంది లేదా అధికారులు సంఘటన స్థలానికి చేరి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులతో ఈ నెల 6 వ తేదిన డిజిపి హల్ఫ్ ఇయర్లీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత దగ్గరగా చేర్చి మెరుగైన సేవలను అందించేందుకు ఆయా కమిషనరెట్ ల సీపీలకు , జిల్లాల ఎస్పీ లకు ట్రాఫిక్ నియంత్రణ , డయల్ – 100 కు తక్షణమే స్పందించడం, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచడం, సిబ్బంది సంక్షేమం, పోలీస్ వాహనల నిర్వహణ, ప్రాపర్టీ నేరాల చేధన , నియంత్రణ,ఎన్బి డబ్ల్యూ ఎస్ సర్వ్ చేయడం, అధికారులు, సిబ్బందిని గ్రామాల ప్రజలతో కమ్యూనికేషన్ పెంచుకోవడం వంటి అంశాల పై సూచనలు చేసిన సందర్భంగా ఈ రోజు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆయా అంశాలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు,సిబ్బంది తమ పరిధిలో ఎక్కడ ఏమీ జరిగిన వెంటనే పోలీస్ లకు సమాచారం అందించేలా ప్రజలతో కమ్యూనికేషన్ పెంచుకోవాలని తద్వారా నేరాలను ముందే అంచనా వేసి నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. పబ్లిక్ కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజిబుల్ పోలిసింగ్ ను మరింత పెంచాలని, లా %ు% ఆర్డర్ కు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే అంచనా వేయగలగాలి అని సూచించారు. జిల్లా లో ట్రాఫిక్ ను ఇంకా క్రమబద్దీకరణ చెయ్యాలని, జిల్లా లో అవసరమైనా చోట ట్రాఫిక్ జంక్షన్ ల ఏర్పాటు ప్రదేశాలను గుర్తించాలని,ఎర్రవల్లి చౌరస్తాలో ఐకాన్ ట్రాఫిక్ జంక్షన్ ను ఏర్పాటు చెయ్యాలని అందుకు అవసరమైన బారికేడ్స్, డివైడర్స్, సిగ్నలింగ్ ,ఇతర ఏర్పాట్లు చెయ్యాలని ట్రాఫిక్ ఎస్సై నీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదు దారుని తో రిసెప్షనిస్ట్,అధికారులు గౌరవం తో మెలగాలని, వారితో పోలైట్ గా మాట్లాడుతూ వారి సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం కలిగించాలని అన్నారు. సిబ్బంది కూడా ట్రాఫిక్ రూల్స్ ను తప్పని సరి ఫాలో అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఆపద సమయంలో ఉపయోగించే డయల్ – 100 కాల్స్ పై ఎలాంటి అలసత్వం చూపొద్దని నిర్ణీత సమయంలో బ్లూ కోల్ట్స్/ పెట్రో కార్స్ సిబ్బంది అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. తమ పరిధిలో ఉన్నా రౌడీ షీటర్ ల పై నిరంతర నిఘా ఉండాలని, ప్రస్తుత వారు ఏమీ చేస్తున్నారు, ఎక్కడ ఉంటున్నారు వంటి విషయాలను అప్డేట్ చేసుకుంటూ ఉండాలని, సమస్యలనూ సృష్టించే ట్రబుల్ మంగర్స్ ను గుర్తించి వారి పై రౌడీ షీట్ ఓపెన్ చేయుటకు ప్రపోజల్ పంపాలని అన్నారు. పోలీస్ అధికారులకు,సిబ్బంది కి కేటాయించిన వాహనాల నిర్వహణ పకడ్బందీ గా ఉండాలని, వాహనాల నిర్వహణ గురించి ప్రతి నెల తనిఖీలు చేపట్టి నిర్వహణ తీరు పై రిపోర్ట్ ఇవ్వాలని ఎం టి ఓ అధికారికి సూచించారు. ప్రాపర్టీ నేరాల జరగకుండా రాత్రి సమయాలలో విజిబుల్ పోలీసింగ్ ను పెంచాలని, ప్రాపర్టీ నేరాలు జరుగాకుండ నిఘా ఉంచాలని, ఇదివరకే జరిగిన మిగిలి ఉన్న నేరాలను త్వరగా చేదించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్ బి డబ్ల్యూ ఎస్ వారెంట్ లు పెండింగ్ లేకుండా ఎక్సీక్యూట్ చెయ్యాలని, రోజు వాహన తనిఖీలు చేపట్టి ఈ చాలన్స్ కేసులు నమోదు చెయ్యాలని,యూఐ కేసుల ను పెండింగ్ లేకుండ త్వరగ విచారణ చేపట్టి కోర్టు లో చార్జీ షీట్ దాఖలు చెయ్యాలని ఆదేశించారు. అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో మెలగలి అనీ, పోలీస్ ఇమేజ్ ను తగ్గించే ఏలాంటి చర్యలకు పాల్పడిన క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని , బాధ్యతగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేల మెలగాలని ఎస్పీ అధికారులకు సూచించారు.ఈ సమీక్షలో డి. ఎస్పీ సత్యనారాయణ, ఎస్పి ఇన్స్పెక్టర్ జమ్ములప్ప, గద్వాల్, ఆలంపూర్, శాంతీనగర్ సిఐ లు బీమ్ కుమార్, రవి బాబు, టాటా బాబు, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ట్రాపిక్, ఐటీ విభాగాల ఎస్సైలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన గురుకుల మెరిట్ జాబితా అభ్యర్థులు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) తెలంగాణ గురుకుల బోర్డు చేపట్టిన ఉపాధ్యాయ నియామకాలలో డిసెన్డింగ్ ఆర్డర్ చేపట్టగా పోవడం వలన పలు నోటిఫికేషన్లకు సంబంధించి పోస్టుల కేడర్ వేరు అయినప్పటికీ పేపర్లు ఉమ్మడిగా నిర్వహించడం వల్ల కొంతమంది అభ్యర్థులకు ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం జరిగిందని, అట్టి అభ్యర్థులు ఇతర ఉద్యోగాలలో చేరకపోవడం వల్ల దాదాపు 2500 పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోయే పరిస్థితి ఏర్పడిందని మిగిలిన పోస్టులకు తదుపరి మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేసే విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,అభ్యర్థులకు న్యాయం చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసి వినతిపత్రాన్ని అందజేసిన గురుకుల మెరిట్ జాబితా అభ్యర్థులు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే,సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి డీఎస్పీ రఘు చందర్



జగిత్యాల(ప్రశ్న న్యూస్) ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్ల ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని డీఎస్పీ రఘు చందర్ అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం, కళాబృందం తో కలిసి ట్రాఫిక్ నియమాలు గంజాయి వల్ల కలిగే అనర్థాలు, సైబర్ మోసాల, నూతన చట్టాలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ, జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు. మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు.విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నామన్నారు.సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని,కావున ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడాలని సూచించారు.

# పటాన్ చెరు డివిజన్ లో స్వచ్ఛదనం-పచ్చదనం

## కార్యక్రమంలో పాల్గొన్న పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పటాన్చెరు డివిజన్ డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ స్థానిక జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

5 రోజులలో 5 పనులు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

1. ఇంటి పరిసర ప్రాంతాలలో ఉన్న వ్యర్థాలను తొలగించడం.
2. దోమల నివారణ కొరకు ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిలువలు తొలగించడం నీటి నిలువలపై మూతలు పెట్టడం.
3. మన తరతరాల ఆస్తి అయినటువంటి చెరువులను సంరక్షించుకోవడం.
4. డ్రైనేజీ నాలాల క్లీనింగ్.
5. పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు నాటుకుంటూ వన మహోత్సవం చేపట్టాలని కార్పొరేటర్ జిహెచ్ఎంసి సిబ్బందిని, ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్,ఎస్ఎస్ వెంకటేశ్వర్లు,ఏఈ శివ కుమార్, రామ్ కి సంస్థ డివిజన్ సూపర్వైజర్ సుమన్,జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం పోలీస్ స్టేషన్ పరిధిలో నాటుసారా పట్టివేత



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)నలుగురు మహిళలు దోర్నాల నుండి నాటుసారా తీసుకుని వస్తున్నారని రాబడిన సమాచారం మేరకు నేను, మా %వా×% సిబ్బంది %ూూ×% గురువయ్య, రఘునాథుడు, బాలకృష్ణ, మహేష్, శంకర్, అమర్నాథ్ రెడ్డి మొదలగు సిబ్బందితో శ్రీశైలం గ్రామంలోని వాసవి సత్రం సమీపం లో తనిఖీ చేసి, నలుగురు మహిళలను అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 13 లీటర్ల నాటుసారా ను స్వాధీనంలోనికి తీసుకొని నలుగురు మహిళలనురిమాండ్ కు పంపించడం జరిగింది. వారందరూ చెర్లోపల్లి గ్రామం, దోర్నాల మండలం, ప్రకాశం జిల్లా కు చెందినవారు.

# నిజాంపేట్ సర్వే నెం. 191 ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

**- ఆదిలోనే అడ్డుకోవాలని ఎమ్మార్వోను కోరుతున్న స్థానికులు**

**- లేదంటే హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామంటున్న ప్రజలు**





కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ప్రభుత్వాలు మారినా కబ్జాదారుల తీరు మారడం లేదు. అధికార పార్టీ నేతల అండదండలతో ప్రభుత్వ అధికారులను మేనేజ్ చేస్తూ ఎంతో సులభంగా ప్రభుత్వ స్థలాలను కాజేయడం నిజాంపేట్ కార్పొరేషన్‌లో సర్వసాధారణమైపోయింది. నిజాంపేట్ సర్వేనెంబర్ 191 ప్రభుత్వ భూమిలో సుమారు 600 గజాల స్థలం ఆక్రమించుకునేందుకు కుట్రలు జరుగుతున్నాయని స్థానిక ప్రజల్లో చర్చ జరుగుతుంది. కోట్ల రూపాయల విలువ చేసే ఈ ప్రభుత్వ స్థలాలు ప్రగతినగర్‌ను ఆనుకుని ఉండటంతో ఆక్రమించేందుకు కబ్జాదారులు ఆసక్తి చూపుతుంటారు. ప్రధానంగా సర్వేనెంబర్ 191లో దోచుకున్నోడికి దోచుకున్నంత అన్న చందంగా మారిపోయింది. ప్రగతినగర్ మాజీ ఆల్విన్ ఎంప్లాయిస్ కొందరు ఇక్కడ సుమారు 600 నుండి 1000 గజాల వరకు చదును చేయించడం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా ఎవరికి వారు ఇష్టారాజ్యంగా కబ్జాలకు పాల్పడితే ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ స్థలాలు భవిష్యత్‌లో పూర్తిగా కనుమరుగై తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయని, ఇలాంటి విషయాలను రెవెన్యూ అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని, చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ప్రయోజనం ఉండదు కాబట్టి బాచుపల్లి మండల ఎమ్మార్వో వెంటనే స్పందించి ప్రభుత్వ స్థలం కబ్జా ప్రయత్నాలను ఆదిలోనే అడ్డుకోవాలని కోరుతున్నారు. వీలైతే ఆ ప్రదేశంలో ప్రభుత్వ స్థలం సూచిక బోర్డు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేయాలని కోరుతున్నారు. లేదంటే హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్



రామచంద్రాపురం (ప్రశ్న న్యూస్)నాలుగవ రోజు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయినగర్ కాలనీలో కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పర్యటించారు.కాలనీలో నూతనంగా నిర్మించిన థీమ్ పార్కులో స్థానిక నాయకులతో, జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.కాలనీ పరిసరాలలో పారిశుధ్య పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా పుష్పనగేష్ మాట్లాడుతూ కాలనీ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కాలనీ వాసులకు సూచించారు. అనంతరం నీటి నిల్వలు ఉన్న చోట సిబ్బందితో స్ప్రే చేయించారు.కాలనీ వాసులతో కలిసి కార్యక్రమంపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. కాలనీ పర్యటనలో పలు ప్రాంతాలలో సిసి రోడ్లపై ఏర్పడిన గుంతలను గమనించి వెంటనే మరమ్మత్తులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీఈ నరేందర్, ఏఈ ప్రభు, గోవర్ధన్ రెడ్డి, రాజ్ కుమార్, ప్రకాష్, వీరిశెట్టి, సంగప్ప ,బ్రహ్మరాజు, వెంకటస్వామి, చంద్రమౌళి, చంద్రశేఖర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో కుల సంఘాల, విద్యార్థి సంఘాల పేర్లతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు: ఎలక్షన్ రెడ్డి



ఉప్పల్( ప్రశ్న న్యూస్) ఉప్పల్ మండల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం సభ్యులు ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డికి కుల సంఘాల పేరుతో, విద్యార్థి సంఘాల పేరుతో, పాఠశాలలో వసూళ్లకు పాల్పడుతున్నారని వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో కొంతమంది కుల సంఘాల పేరుతో, విద్యార్థి సంఘాల పేరుతో ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారని, అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా వసూళ్లకు పాల్పడితే పోలీస్ స్టేషన్లో తెలపాలని ఈ సందర్భంగా ఉప్పల్ మండల్ ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల్ ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిపురం ఉపేందర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశాధికారి కిరణ్ కుమార్, ట్రస్మా తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ వేములకొండ వెంకన్న, జిల్లా మాజీ అధ్యక్షుడు సూరం రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చి రెడ్డి, జిల్లా కో ఆప్షన్ నెంబర్ శివకుమార్ ,జిల్లా కోశాధికారి వేములకొండ సోమశేఖర్ గౌడ్, ఉప్పల్ మండల్ ఉపాధ్యక్షులు శ్రీధర్, కబీర్, ప్రభు,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మండల్ నూతన ఎంఈఓ రామారావు ను సన్మానించిన ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ మండల్ నూతన ఎంఈఓ బాధ్యతలు స్వీకరించిన రామారావు ను ఉప్పల్ మండల్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ మండల్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు సిరిపురం ఉపేందర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, కోశాధికారి కిరణ్ కుమార్, ట్రస్మ తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ వేములకొండ వెంకన్న ,జిల్లా మాజీ అధ్యక్షుడు సూరం రామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చి రెడ్డి, జిల్లా కో ఆప్షన్ నెంబర్ శివకుమార్, జిల్లా కోశాధికారి వేములకొండ సోమశేఖర్ గౌడ్ ఉప్పల్ మండల్ ఉపాధ్యక్షులు శ్రీధర్, కబీర్, ప్రభు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ మండల అసోసియేషన్ అధ్యక్షులు సిరిపురం ఉపేందర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, నూతన పాఠశాలలకు అనుమతులను ప్రభుత్వం మంజూరు చేయాలని, ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు ఉన్న పాఠశాలలకు పదవ తరగతి వరకు ప్రభుత్వం అనుమతులను ఇవ్వాలని ఈ సందర్భంగా తెలిపారు.

## నూతనంగా ఎన్నికైన పాఠ శాల విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ నాయకులు మధు శేఖర్ రాజు



ఓజిలి (ప్రశ్న న్యూస్) చిల్లమానుచేను గురుకుల పాఠశాలలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సింహాద్రి జ్యోతి ప్రసాద్ ఆధ్వర్యంలో విద్య కమిటీ ఎన్నిక నిర్వహించారు. చైర్మన్ గా మాధవి, వైస్ చైర్మన్ గా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాఠ శాల విద్యా కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ లకు తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు మధు శేఖర్ రాజుతెలియజేశారు. గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మధు శేఖర్ రాజు, బచ్చుల రవీంద్ర రెడ్డి,కొండూరు చిరంజీవి రాజు, కొండూరు కళింగరాజు,కె. శ్రీనివాసులు రాజు, సత్యం రాజు, చల్ల చిన్న పెంచలయ్య, ముత్యాల జయరామయ్య, ఎల్లం రాజు సుబ్బరాయులు,కె. రఘురామయ్య, పి వెంకట రమణయ్య, ఎన్ . మణి, శివరామరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు సేవ చేయడమే లక్ష్యం

**- వల్లూరు ఇందిరమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మురళీధర్ రావు**

**ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు మరింత విస్తృతం**

**- గిరిజన విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ**

**- వచ్చే ఏడాది నుంచి పది ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు**



ఓజిలి (ప్రశ్న న్యూస్) పేద విద్యార్థులకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వల్లూరు ఇందిరమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మురళీధర్ రావు పేర్కొన్నారు. ఓజిలి ఎన్ఎస్ఆర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల గిరిజన విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లూరు ఇందిరమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవలు విస్తృతం చేస్తున్నామని ఆయన ప్రకటించారు. ఈ ట్రస్ట్ కు పూర్తి సహాయ సహకారాలు వల్లూరు రమేష్ అందిస్తారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా వచ్చే ఏడాది నుంచి ఓజిలి జెడ్పీ హైస్కూల్ నందు పదో తరగతి ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఓజిలి టీడీపీ నాయకులు కంకణాల ప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఓజిలిలో పేద విద్యార్థులకు వల్లూరు ఇందిరమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. ఈ ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్యా స్థాయి నుంచి పిల్లలు క్రమశిక్షణతో మెలుగుతూ విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థానానికి చేరుకుంటారని పేర్కొన్నారు. గిరిజన కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిల్లలకు అవసరమైన నోట్ పుస్తకాలతో పాటుగా కిట్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అట్ల మల్లిఖార్జున్, జయచంద్రా రెడ్డి, రఫీ, కోటి, మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైలంకు విచ్చేసిన నూతన తహసీల్దార్ కేవీ శ్రీనివాసులు



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)నంద్యాల జిల్లా కలెక్టరేట్ నందు ఏ ఓ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై మర్ ఓ గా శ్రీశైలం మండలంకు విచ్చేసియున్నారు, వారు గతంలో శ్రీశైలం మండలంకు డిప్యూటీ తహసీల్దార్గా విధులు నిర్వహించి యున్నారు, ఆపై తహసీల్దార్గా ప్రమోషన్ పొంది వారి విశిష్టమైన సేవలు కలెక్టరేట్ నంద్యాల నుండి అందించి పలువురి మన్ననలు పొందియున్నారు, తదుపరి ప్రస్తుతం జరిగిన ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తరువాత వారికి పూర్తి స్థాయి తహసీల్దార్గా తిరిగి శ్రీశైలం మండలంకు పోస్టింగ్ ఇవ్వడంతో గతంలో వారి సేవలో పొందిన మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, ఇటీవలే వారు శ్రీశైలం మండలంలో జాయిన్ అవ్వగా ప్రస్తుత డిప్యూటీ తహసీల్దార్ కిషోర్ గారు తహసీల్దార్ ఆఫీస్ శ్రీశైలం స్టాఫ్ వారు, రేషన్ డీలర్లు, వివిధ పార్టీల మండలం నాయకులు, మండల సచివాలయం సిబ్బంది, శ్రీశైలం గ్రామ రెవెన్యూ అధికారి ప్రదీప్ తదితరులు గౌరవముగా స్వాగతం పలికారు.

## నూతన తాసిల్దార్ పద్మావతి ని కలిసిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు




ఓజిలి (ప్రశ్న న్యూస్) ఓజిలి మండల నూతన తాసిల్దార్ ఏ పద్మావతి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మానవాలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముసులూరు శ్రీనివాసులు ఓజిలి తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని కొరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేతలు ఎంత మంది ఉన్నా.జాతి గర్వపడే నాయకులు కొందరే ఉంటారని ఆయన అన్నారు. ఆ కొందరిలో నూతన ముఖ్యమంత్రి,టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉంటారని చెప్పారు. చంద్రబాబు నాయుడు అంటే కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదనిఆయన ఒక అనితరసాధ్యుడని, అద్వితీయ దార్శనికుడని, తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడని, రేపటి తరాల భవితను తీర్చిదిద్దే మహాశిల్పి అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తెలుగుదేశంపార్టీపై ఉన్న నమ్మకంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక నాయకుడైన చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,టిడిపి, జనసేన, బిజెపి అభ్యర్థులకు పట్టంకట్టి అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజిలి మండల అభివృద్ధి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం తోనే సాధ్యమని ఆయన అన్నారు.

# సీనియర్ ఐపీఎస్‌లకు పదోన్నతులు

### - హైదారాబాద్ సీపీ కొత్తకోటకు డీజీపీగా ప్రమోషన్ - మరో ఐదుగురు అధికారులకు ఉద్యోగోన్నతి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ పోలీస్ శాఖలో కీలక పరిణామం చోటు చేసకుంది. పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు ప్రమోషన్లు దక్కాయి. హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సహా మరో ఐదుగురు అధికారులు డీజీపీలుగా ప్రమోషన్ పొందారు. డీజీపీలుగా కొత్త కోట శ్రీనివాస్ రెడ్డి, శివధర్ రెడ్డి , సౌమ్య మిశ్రా, శిఖా గోయల్, అభిలాష బిస్త్‌లకు ఉద్యోగన్నతి లభించింది. కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి డీజీగా హైదరాబాద్ నగర సీపీగా కొనసాగనున్నారు. ఇంటెలిజెన్స్ డీజీగా శివధర్ రెడ్డి, సీఐడీ డీజీగా షిఖా గోయల్, జైళ్లశాఖ డీజీగా సౌమ్య మిశ్రా, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా అభిలాష బిస్త్ డీజీ హెూదాలో కొనసాగనున్నారు. ఈ మేరకు డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగింది. జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించారు. డీజీపీగా రవి గుప్తా స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్ బాధ్యతలు తీసుకున్నారు. ఇక వారం క్రితం.. పలువురు నాన్-క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 8 మంది ఐపీఎస్‌లకు స్థానచలనం కలిగిచింది. ప్రస్తుతం కమాండ్ కంట్రోల్ రూమ్ మల్టీ ఏజెన్సీ ఆపరేషన్ సెంటర్ ఎస్పీ ఏ రమణా రెడ్డిని ఎస్ఓటీ ( మల్కాజ్‌గిరి, రాచకొండ, భువనగిరి )కి డీసీపీగా బదిలీచేసింది. హైదరాబాద్ నగర మహిళల భద్రతా విభాగం డీసీపీగా ఉన్న దార కవితను సైబర్ క్రైమ్ విభాగానికి డీసీపీగా పంపింది. వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారి వెంకటేశ్వర్లుకు ఆక్టోపస్ (అడ్మిన్) ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చింది. సీఐడీ ఎస్పీ బి.శ్రీబాల దేవిని సైబరాబాద్ సైబర్ క్రైమ్ విభాగానికి డీసీపీగా బదిలీ చేసింది. ఎస్ఓటీ (మేడ్చల్, సైబరాబాద్) డీసీపీ శ్రీనివాస్‌ను.. మాదాపూర్ ఎస్ఓటీకి బదిలీ చేశారు. ఇంటెలిజెన్స్ ఎస్పీ జి సునీత్ మోహన్‌కు స్థానచలనం కలిగించి హైదరాబాద్‌లోని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా అకాశం కల్పించారు. తెలంగాణ యాంటీ-నార్కోటిక్ బ్యూరో (అడ్మిన్) ఎస్పీ సాయిశేఖర్‌కు ఇంటెలిజెన్స్ ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. జగిత్యాల ఏఎస్పీ ఎస్ వినోద్ కుమార్‌ను ఇంటెలిజెన్స్ ఏఎస్పీగా నియమించింది.




# కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి నాణ్యత డొల్ల

### - ప్రారంభించిన ఏడాదికే దారుణస్థితిలో



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కరీంనగర్ కేబుల్ బ్రిడ్జ్ ఇప్పుడు మామూలు స్థితికి వచ్చేసింది. వందల కోట్ల రూపాయలతో మానేరుపై నిర్మించిన ఈ కట్టడం ఏడాది తిరిగేసరికి దారుణ స్థితికి వచ్చేసిందని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సరిగ్గా ఏడాది కిందట అట్టహాసంగా ప్రారంభించిన కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి అప్పుడే కళ కోల్పోయింది. కేబుల్ బ్రిడ్జి నాణ్యతపై స్థానికులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది అత్యంత అట్టహాసంగా ప్రారంభించిన కరీంనగర్ తీగల వంతెన ఇప్పుడు దయనీయ పరిస్థితుల్లో ఉంది. కరీంనగర్ టూరిజం లోనే బెంచ్ మార్క్ అవుతుందనుకున్న కరీంనగర్ బ్రిడ్జిపై ఇప్పుడు వాహనదారులు ప్రయాణం చేయలేని స్థితికి వచ్చేస్తోంది. సరిగ్గా ఏడాది కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 జూన్ 21న మూడు రోజులపాటు ఘనంగా వేడుకలు చేసి మరి కేబుల్ బ్రిడ్జ్ ప్రారంభించింది. నాటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన కేబుల్ బ్రిడ్జి ప్రారంభమై నేటికి ఏడాది ఒక నెల పూర్తి చేసుకుంది. ఉత్తర తెలంగాణ జిల్లాలో అత్యంత అద్భుత కట్టడంగా.. హైదరాబాద్ తర్వాత కేబుల్ బ్రిడ్జి ఉన్న ప్రాంతంగా కరీంనగర్ నిలుస్తుందని బీఆర్ఎస్ నేతలు చెప్పారు. సుమారు 234 కోట్లు రూపాయలు ఖర్చు చేసి కట్టిన కరీంనగర్ కేబుల్ బ్రిడ్జిని ఓ ప్రముఖ కంపెనీకి కాంట్రాక్ట్ ఇచ్చి నిర్మాణం చేపట్టారు. కానీ కేబుల్ బ్రిడ్జి ప్రారంభించి ఏడాది అలా అయిందో లేదో అప్పుడే శిథిలావస్థకు చేరుకోవడంపై జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎటు చూసినా రిపేర్లు చేయాల్సిన స్థితికి కేబుల్ బ్రిడ్జి చేరుకుంది. కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళ్లేందుకు మరో మార్గంగా ఉపయోగపడుతున్న కేబుల్ బ్రిడ్జ్ ఏడాదికే రూపురేఖలు మారిపోయాయి. ఒకప్పుడు ఆహ్లాదాన్ని పంచిన అందమైన కేబుల్ బ్రిడ్జి నేడు ఓవైపు కంపుకొడుతూ, సరైన నిర్వహణ లేక కొంత సమయం కూడా దానిపై నిలబడలేని పరిస్థితి నెలకొంది. కేబుల్ బ్రిడ్జ్ ప్రారంభమై ఆరు నెలలకే మరమ్మతులు చేయాల్సి వచ్చిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పటి ప్రభుత్వ నేతలకు చెందిన భూములు దీని చుట్టూ ఉన్నాయని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే కేబుల్ బ్రిడ్జ్ నిర్మించారని కరీంనగర్ ప్రజలు చెబుతున్నారు. రాష్ట్రంలో రెండో ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి అయిన కరీంనగర్ కేబుల్ బ్రిడ్జి ఏడాదికే దారుణమైన స్థితికి రావడంతో స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## చెత్త నుండి సంపాద తయారీ కేంద్రం అంకంపాలెం జీలుగుమిల్లి




పోలవరం (ప్రశ్న న్యూస్) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పిఅంకంపాలెం పంచాయతీ లో ఘనవ్యర్థలా నిర్వహణ, చెత్తనుండి సంపద తయారీ కేంద్రా నిర్వహణ పై డివిజన్ స్థాయి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విచేయ్యడం జరిగింది తడి -పొడి ఘన వ్యర్థలను సేకరించి ఎరువుగా మార్చే వర్మీ కంపోస్ట్ యార్డలను ఎమ్మెల్యే పరిశీలించారు నియోజకవర్గం నుండి 90% కంప్లిట్ అయి ఉన్న కంపోస్ట్ యార్డు ఉన్నందుకు సంతోషం కానీ గత ప్రభుత్వం పారిశుద్యం విషయం లో ఎటువంటి చర్యలు తీసుకోలేదు కానీ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంలో వాటి ద్వారా 100% పని జరగాలి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పారిశుధ్య పనులకు పూర్తి మద్దతూ ఇస్తారుగవర్నమెంట్ తరుపున గ్రామ శుభ్రత -అభివృద్ధి విషయం లో మన సీఎం నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఎప్పుడుమనకు సాకారం అందిస్తారుకావున పారిశుద్యం సంబందించి ఎటువండి సహాయం కావాలన్నా నన్ను నేరుగా సప్రదించవచు అని ఎమ్మెల్యే చెప్పారు కరోనా సమయం నుండి వెనుకడుగు వెయ్యకుండా అంకంపాలెం పంచాయతీకి సేవలు అందించిన ముగ్గురు పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చిరు సన్మానం చేసివారికీ మనిషికి 5 వేలు చెప్పున్నమొత్తం 15వేలు రూపాయలు ఇస్తా అని ప్రకటించారు ఈ కార్యక్రమం లో ఏలూరు జిల్లా బీజేపీ కార్యదర్శి చాట్రాయి ప్రసాద్ జీలుగుమిల్లి జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము టీడీపీ ప్రెసిడెంట్ సుంకవలి సాయి ప్రెసిడెంట్ కొండపల్లి ప్రసాద్ అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను ఎంపీడీఓ మంగతుయారు, సర్పంచ్ బుద్దా జగ్గారావు డి ఎల్ డి ఓ ఎం రాజు డి ఎల్ పి ఓ ఎం ఈ రాజవుళ్ళఈ వి ఓ పి ఆర్ డి నిఖిల్ అన్ని పంచాయతీ ఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

## పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయండి ఎంపి



పోలవరం (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ప్రసంగించారు ప్రశ్నోత్తరాల సమయంలో అయినా మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు పామాయిల్ రైతులకు ఏలూరు జిల్లాలో ఇంక్యుబేషన్ సెంటర్ నెలకొల్పాన్నారు దీనిపైసూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల మంత్రి జితిన్ రామ్ జి స్పందిస్తూ ఎంపీ కోరిన వాటిని పరిశీలిస్తామని చెప్పినట్లు ఎంపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి

## తల్లి పాలు అమృతానికంటే విలువైనవి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం రామడుగు, రేకులపల్లి లో బుధవారం చివరి వారోత్సవాలు ఘనంగా జరుపుకున్న అంగన్వాడీ టీచర్లు. ప్రతి తల్లి తన పుట్టిన పిల్లలకి మొట్ట మొదటి పాలు జీడి పాలు అంటారు వాటిని కచ్చితంగా పట్టించాలి కొందరు మూడోనమ్మకాలకు పోయి రెండు రోజుల వరకు పుట్టిన పాపాయికి పాలు ఇవ్వకుండా ఉంటున్నారు. పాప పుట్టిన నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలి, రామడుగు, రేకులపల్లి అంగన్వాడి టీచర్లు దుర్గ అరుంధతి గ్రామంలోని,197,198, 199,322,203 కోడ్ 158,296,207 సెంటర్లలో తల్లి పాల ప్రాముఖ్యత గురించి పుట్టిన బిడ్డకు ముర్రపాలు పట్టించడం మూలంగా పుట్టిన పాపకు ఆరు నెలల వరకు ఎలాంటి రోగాలు దరిచేరవు మొదటగా




వచ్చే పాలనుముర్రుపాలు, జీడి పాలు అని ఇలా పిలుస్తూ ఉంటారు. వాటిని పుట్టిన ప్రతి పాపకు పట్టించాలి అని తెలియజేశారు.అనంతరం ఏడు నెలలు వయసున్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమము చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత,రామడ్గు కు చెందిన అంగన్వాడి టీచర్లు గోదావరి, భారతి, గంగామణి, దమ్మన్నపేట విజయ, కేసారం బి నర్మదా సునీత, శారద సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### - బిజెపి నేత గౌతమ్ రావు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటాలు చేసిన మహనీయులను మనం నిరంతరం గుర్తించుకోవాలని భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగ సన్నాహక సమావేశానికి గౌతమ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 13 నుండి 15 వరకు ప్రతి ఒక్కరి ఇంటిపై జాతీయ జెండాను ఉంచాలని ఆయన సూచించారు. 12 నుండి 14 వరకు మహనీయుల విగ్రహాలను శుభ్రం చెయ్యాలని, 11 నుండి 14 వరకు నియోజకవర్గాల వారీగా బైక్ ర్యాలీలను, 13 న తిరంగ కార్యక్రమాన్ని, స్వాతంత్ర దినోత్సవం 15 వ తేదీన ప్రతి బూత్ లో జాతీయ జెండాను ఎగరవెయ్యాలని గౌతమ్ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్,ఆనంద్ గౌడ్, కృష్ణగౌడ్, సందీప్ సాయి, కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, జిల్లా పదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గోన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు ఆపండి



నాచారం (ప్రశ్న న్యూస్) నాచారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రకాష్ అధ్యక్షతన బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న సామూహిక దాడులను ఖండిస్తూ నీరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది, ఈరోజు కార్యక్రమం లో రాగిరి మోహన్ రెడ్డి, అనిత రెడ్డి, ప్రధాన కార్యదర్శులు నవీన్, చంద్రమౌళి, రవికాంత్ , అభిషేక్ గౌడ్ , రాజి రెడ్డి, శేఖర్ రెడ్డి, మంజువాని, శ్రీపాల్, దయ గౌడ్, అన్వార్ ఇందిరా స్కూల్, పాదం వెంకటేష్, మొదలగు వారు పాల్గొన్నారు

# బీజేపీలో బీఆర్ఎస్ విలీన చర్చలు నిజమేనా.?

చర్చలు జరగకపోతే ఈ విషయాన్ని ఖండించడానికి రెండు పార్టీలు ఎందుకు తటపటాయిస్తున్నాయన్నది రాజకీయవర్గాల నుంచి వస్తున్న మొదటి ప్రశ్న. నిర్మోహమాటంగా ఖండించడానికి బీఆర్ఎస్ ముఖ్య నేతలు సిద్ధంగా లేరు.కీలక నేతలు ప్రతి రోజూ తెలంగాణ భవన్ లో ప్రెస్మీట్లు పెడుతున్నారు కానీ బీజేపీతో పొత్తు లేదా విలీనం అంటూ జరుగుతున్న ప్రచారంపై స్పందించడానికి నిరాకరిస్తున్నారు. కేటీఆర్ కూడా ఓ ట్వీట్ పెట్టారు కానీ బీజేపీతో ఎలాంటి సంబంధాలు ఉండవని చెప్పడం లేదు. తెలంగాణ కోసం పోరాడతామని చెబుతున్నారు. అది బీఆర్ఎస్ పార్టీ ద్వారానేనా అన్నదానిపై బెనిఫిట్ ఆఫ్ డౌట్ అన్నట్లుగా స్పందిస్తున్నారు. బీఆర్ఎస్ మత్రమే కాదు అసలు బీజేపీ కూడా స్పందించడం లేదు. బీజేపీ నేతలు స్పందించినా కాస్త క్లారిటీ ఉండేది. కానీ స్పందించడానికి వారు కూడా వెనుకడుగు వేస్తున్నారు. అంటే నిప్పు లేనిదే పొగ రాదన్నట్లుగా ఢిల్లీలో ఏదో జరుగుతోందని సులువుగా అర్థమైపోతుంది. స్వయంగా మజ్లిస్ పార్టీ చీఫ్ అసుద్దన్ కూడా ఈ అంశంపై బీఆర్ఎస్‌ను ప్రశ్నించినా స్పందన లేదు.

### తెలంగాణ బీజేపీలో ఏకాభిప్రాయం రాకపోవడమే అసలు సమస్య

నిజానికి బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పొత్తు లేదా విలీనం అంశంపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నాయని బీఆర్ఎస్సే నేరుగా ప్రతిపాదన పెట్టినా తెలంగాణ బీజేపీ నేతల్లో ఏకాభిప్రాయం లేకపోవడం వల్లనే డీల్ ఆలస్యమవుతోందని ఢిల్లీ వర్గాలు గట్టిగా చెబుతన్నాయి. బీఆర్ఎస్‌తో తీవ్రంగా పోరాడిన ముగ్గురు ఎంపీలు ఆ పార్టీతో ఎలాంటి సంబంధాలు పెట్టుకున్నా సరే అది బీజేపీకి నష్టం చేస్తుందని గట్టిగా వాదిస్తున్నారని అంటున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి ఉన్న క్యాడర్ బలం బీజేపీకి కలసి వస్తుందని కింది స్థాయి వరకూ పార్టీ నిర్మాణం ఏర్పడుతుందని ఇతర సీనియర్ నేతలు పాజిటివ్‌గా స్పందిస్తున్నారని అంటున్నారు. ఈ కారణంగానే చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడిందని వ్యతిరేకించే వారిని సముదాయించి అధికారిక ప్రకటన చేస్తారని చెబుతున్నారు. అయితే బీఆర్ఎస్ క్యాడర్ మాత్రం అలాంటి పరిస్థితి రాదని కేసీఆర్ తన పార్టీని ఇతర పార్టీల్లో కలిపేంత నిర్ణయం తీసుకోరని అనుకుంటున్నారు.

### విలీనం సాధ్యం కాదన్న అభిప్రాయం

భారత రాష్ట్ర సమితిని కేసీఆర్ ఓ రకంగా శూన్యం నుంచి పుట్టించారు. పిడికెడు మందితో ప్రస్థానం ప్రారంభించారు. అలాంటి పార్టీని ఆయన దేశంలోనే ప్రముఖ ప్రాంతీయ పార్టీగా మార్చారు. మరి ఇప్పుడు ఒక్క ఓటమికే ఆయన తన పార్టీని బీజేపీలో విలీనం చేస్తారా ? అని ఆలోచిస్తే.. చాన్సే ఉండదని ఎవరికైనా అర్థమవుతుంది. ప్రధాన ప్రతిపక్షంలో ఉంది బీఆర్ఎస్ పార్టీనే. దాదాపు39 శాతం ఓట్ షేర్ సాధించింది అసెంబ్లీ ఎన్నికల్లో. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తే కచ్చితంగా 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ దే అధికారం. అదే సమయంలో బీఆర్ఎస్‌కు నాయకత్వ సమస్య లేదు. కేసీఆర్ మళ్లీ మైక్ పట్టి రోడ్లపైకి వస్తే ఆయన క్రేజ్ ఆయనదే. ఇంకో 10 పదేళ్లు ఆయన యాక్టీవ్ పాలిటిక్స్ ఉండగలరు. నీ భవిష్యత్ లీడర్లు గా ఒకరు కాదు ఇద్దరు కనిపిస్తున్నారు. హరీశ్ రావు, కేటీఆర్ లు ఆల్ రెడీ ప్రూవెన్ లీడర్స్. కేసులు ఆర్థిక పరిస్థితి ఇలా ఏం చూసినా బీఆర్ఎస్ పార్టీని విలీనం చేయడం అనే సమస్యే ఉండదని బీఆర్ఎస్ క్యాడర్ గట్టి నమ్మకం.

ఓ వైపు క్యాడర్ మరో వైపు పార్టీ భవిష్యత్ మధ్య బీఆర్ఎస్ అగ్రనాయకత్వం ఊగిసలాడుతోంది. ఏ నిర్ణయం తీసుకున్నా తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు ఖాయమని అనుకోవచ్చు.

# వక్ఫ్ బిల్లుపై కేంద్రం కీలక నిర్ణయం

ఈ బిల్లు తెస్తున్నారని విపక్ష ఎంపీలు మండిపడ్డారు. మైనార్టీలను టార్గెట్ చేసేలా ఉన్న ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన మంత్రి కిరణ్ రిజిజు ఏ మత సంస్థ స్వేచ్ఛలో జోక్యాన్ని ఈ బిల్లు సమర్థించదని అన్నారు. ఎన్నడూ పొందని వారికి హక్కులు ఇవ్వడానికి ఈ బిల్లు తీసుకొచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ వేసిన సచార్ కమిటీ నివేదిక ఆధారంగానే గురువారం తెచ్చిన ఈ బిల్లు పక్షపాత రాజకీయాల వల్ల ముస్లింలు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వక్ఫ్ బోర్డును మాఫియా కబ్జా చేసిందని, ప్రభుత్వానికి వందకు పైగా భూకబ్జా ఫిర్యాదులు వచ్చాయని రిజిజు చెప్పారు. చివరికి విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపాలని కేంద్రం నిర్ణయించింది.

# తెలంగాణకు మరో దిగ్గజ సంస్థ

డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆసక్తి చూపిస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి చర్చలు జరిపారు. సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనల పట్ల సంస్థ సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఈ సంస్థ కార్యకలాపాలను హైదరాబాదులో నెలకొల్పేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతోపాటు వసతులు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంస్థ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చిన సానుకూల స్పందనల పట్ల స్వాబ్ సంస్థ ప్రతినిధులు హర్షాన్ని వ్యక్తం చేశారు. సెంటర్ ను హైదరాబాదులో ఏర్పాటుకు సంబంధించి తుది అనుమతులు రావాల్సి ఉందని, ఈ మేరకు చర్యలను వేగవంతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి సంస్థ ప్రతినిధులు హామీ ఇచ్చారు. కొద్దిరోజుల్లోనే భారత్ కు ప్రతినిధుల బృందాన్ని పంపిస్తామని ఈ సందర్భంగా సీఎంకు హామీ ఇచ్చారు. ఆర్థిక సేవల్లో చార్లెస్ స్వాబ్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.

### ప్రపంచానికి గమ్య స్థానంగా హైదరాబాద్

హైదరాబాద్ ప్రపంచానికి గమ్యస్థానంగా ఉందని, పెట్టుబడులు పెట్టేందుకు అనువైన ప్రదేశమని సీఎం రేవంత్ రెడ్డి చార్లెస్ స్వాబ్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. సంస్థ ఏర్పాటుకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం నుంచి అందిస్తామని, త్వరితగతిన అన్ని రకాల అనుమతులను ఇస్తామని వెల్లడించారు. చార్లెస్ స్వాబ్ సంస్థ తమ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాదును కేంద్రంగా ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

### వరుస భేటీలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి

వరల్డ్ బ్యాంకు సీఈవోతో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సమావేశమయ్యారు. ట్రైజిన్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ విస్తరణకు అమెరికన్ ప్రతినిధులు ఎప్పటికీ అంగీకరించారు. 1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు బయో ఫ్యూయల్స్ సంస్థ స్వచ్ఛ బయో అంగీకారం తెలుపునట్లు ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నారు. కాగ్నిజెంట్ కంపెనీతోను సీఎం ఒప్పందం చేసుకున్నారు. అసెట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ సర్వీసెస్, అడ్వాన్స్ డేటా ఆపరేషన్స్ లో ప్రముఖ కంపెనీ ఆర్సీఎం హైదరాబాదులో తమ కంపెనీ ఏర్పాటుకు అంగీకరించింది. ఆర్సీఎం విస్తరణతో 500 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అమెరికాకు హైదరాబాద్ సారూప్యత ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అమెరికా కంపెనీలు పారిశ్రామికవేత్తలకు వెల్లడించారు. తెలంగాణను చూడాలంటూ ఇన్వెస్టర్లకు ఆయన పిలుపునిచ్చారు. చైనాతో పోటీపడి తెలంగాణను నెంబర్ వన్ గా నిలుపుదామని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాంగ్ రూట్‌లో వెళ్తే జైలుకే

– కఠిన చర్యలకు సిద్ధమైన హైదరాబాద్ పోలీసులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లో ఎంత కఠినంగా ట్రాఫిక్ రూల్స్ అమలు చేస్తున్నా రోజూ ఏదో చోట ప్రమాదం జరుగుతూనే ఉంది. సక్రమంగా వెళ్లే వారితో ఎలాంటి సమస్యలు ఉండటం లేదు. కానీ తక్కువ దూరమే కదా అని రాంగ్ రూట్‌లో వెళ్లేవారితో, నిమిషాలు కూడా సిగ్నల్ వద్ద ఆగలేని వారితోనే సమస్య వచ్చి పడుతోంది. ఇలాంటి వారిని నియంత్రించేందుకు చట్టానికి మరింత పదును పెడుతున్నారు హైదరాబాద్ పోలీసులు. కొందరికి యూ టర్న్ వరకు వెళ్లడానికి కొందరు ఇష్టపెట్టుకోరు. కొద్ది దూరమే కదా అని రాంగ్ రూట్‌లో వెళ్తుంటారు. అలాంటి వారు రోజురోజుకూ పెరిగిపోతున్నారు. ఇలాంటి వారితో జరిగే ప్రమాదాలు కూడా ఎక్కువ అవుతున్నాయి. అందుకే వీరిని నియంత్రించేందుకు పోలీసులు కఠిన చర్యలకు సిద్ధమవుతున్నారు. ఇకపై యూ టర్న్ తీసుకోకుండా రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేస్తే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని చెబుతున్నారు. రాంగ్ రూట్‌లో వెళ్తూ ప్రమాదానికి కారణమైతే ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారిని కోర్టులో హాజరుపరిచే ప్రక్రియ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో మే నుంచే అమల్లో ఉంది. దీన్ని మిగతా కమిషనరేట్ పరిధిలో కూడా అమలు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. సైబరాబాద్ పరిధిలో నెలరోజుల్లోనే రెండు వందల మందికిపైగా వాహనదారులపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. అంటే ఎంత మంది ఇలా రాంగ్ రూట్‌లో వెళ్తున్నారో అర్థమవుతుందని పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ర్యాష్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ ప్రధాన కారణంగా పోలీసులు గుర్తించి ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. వీటి కారణంగానే మూడు కమిషనరేట్ పరిధిలో రోజూ పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇందులో ఒకరిద్దరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. మూడు కమిషనరేట్ పరిధిలో బుధవారం స్పెషల్ డ్రైవ్ చేపడితే భారీగా వాహనదారులు పట్టుబడ్డారు. ఇందులో దాదాపు ఏడు వందల మంది వరకు రాంగ్ రూట్‌లో వస్తూ పోలీసులకు చిక్కారు. వీరిలో టూ వీలర్స్ డ్రైవ్ చేసే వాళ్లే ఎక్కువ మంది ఉన్నారు. ఇలాంటి వారి వల్లే ఈ ఏడాది ఇప్పటి వరకు వందల ప్రమాదాలు జరిగాయని అందులో వందమందికిపైగా గాయపడగా ఒకరు చనిపోయినట్టు పోలీసులు రికార్డులు చెబుతున్నాయి. ఇలా రాంగ్ సైడ్ డ్రైవింగ్‌తో ప్రజల ప్రాణాలు హరిస్తున్న వారిని గుర్తించేందుకు పోలీసులు సడెన్‌గా డ్రైవ్‌లు చేపట్టడంతోపాటు చాలా ప్రాంతాల్లో ప్రత్యేక కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న దాదాపు 125 ప్రాంతాల్లో అత్యాధునిక కెమెరాలతో నిఘా పెట్టారు. వీటి ఫుటేజ్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని ఎవరైనా రూల్స్ అతిక్రమిస్తే కచ్చితంగా వారిపై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# చంద్రబాబు స్వార్థం కోసం ఏమైనా చేస్తారు

దానర్థం ప్రజాప్రతినిధుల కొనుగోలుకు సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే.

### - దుర్మార్గుడితో యుద్ధం

సీఎంగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఆ వ్యక్తికి ధర్మం, న్యాయం అనే పదాలకు అర్థం తెలిసి ఉండాలి. ఆ స్థాయి వ్యక్తి అడుగులు వేసేటప్పుడు.. సమాజం మనల్ని చూస్తుంది కాబట్టి, మనం ఏం చేస్తున్నాం అన్నది ఆలోచన చేయాలి. కానీ ఆయనకు అవేమీ లేవు. దురదృష్టవశాత్తూ మనం చంద్రబాబునాయుడు అనే దుర్మార్గుడితో యుద్ధం చేస్తున్నాం. ఈ మనిషికి న్యాయం, ధర్మం లేదు. తన స్వార్థం కోసం ఏమైనా చెప్తాడు, ఏదైనా చేస్తాడు.

### అదే నా తాపత్రయం

అసెంబ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబులా మనం కూడా హామీలు ఇవ్వాలని నాపై ఒత్తిడి తెచ్చారు. మన పార్టీ గెలుపు కోసమే వారు నాకు ఆ సలహాలిచ్చారు. కానీ, అబద్ధాలు చెప్పి గెల్చి, ఆ కిరీటాన్ని నెత్తిన పెట్టుకుంటే ఏం సంతృప్తి వస్తుంది?. అమలుకు సాధ్యం కాకపోయినా హామీలు ఇస్తే గెలుస్తాం. ముఖ్యమంత్రి అవుతాం. కానీ ఆ తర్వాత కార్యకర్తలు మొదలు ఎమ్మెల్యేల వరకు గ్రామాల్లో తిరిగే పరిస్థితి ఉంటుందా?. 'జగన్ మాట ఇచ్చాడు. కానీ అమలు చేయలేదు' అనే మాట అనిపించుకోకూడదు. మన పార్టీ పేరు చెప్తే కార్యకర్తలు, నాయకులు కాలర్ ఎగరేసుకునేలా ఉండాలి. దాని కోసమే నేను తాపత్రయపడ్డాను. అందుకే ఏనాడూ మోసపూరిత హామీలు ఇవ్వలేదు.

### బొత్స సరైన అభ్యర్థి

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స సత్యనారాయణను మన అభ్యర్థిగా ఎంపిక చేసుకునేటప్పుడు మన ఎమ్మెల్యేలను, ఎమ్మెల్యే అభ్యర్థులను అందరినీ అడిగాను. అధికారంలో ఉన్నప్పుడు ఎవరి పేరు చెప్పినా చెల్లుబాటు అవుతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నిరకాలుగా ధీటైన అభ్యర్థిని పెట్టాలని అందరూ నాకు చెప్పారు. అన్ని రకాలుగా ఆలోచన చేసిన తర్వాత అందరూ బొత్స సత్యనారాయణ పేరును సరైన అభ్యర్థిగా నిర్ణయించాం" అని జగన్ మాట్లాడారు.

# త్వరలో జన్మభూమి 2

చేశారు.

### పార్టీ సభ్యులకు ఐదు లక్షల ప్రమాద బీమా

తెలంగాణలో టీడీపీ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని నిర్ణయించామని పొలిట్ బ్యూరో సభ్యుడు అచ్చెన్నాయుడు మీటింగ్ తర్వాత తెలిపారు. పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నారు. పార్టీ సభ్యత్వ రుసుం రూ.100లతో ప్రారంభిస్తామని సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షలు వచ్చే విధంగా పరిహారం ఇవ్వాలని నిర్ణయించామని అచ్చెన్న తెలిపారు. పేదరిక నిర్మూలనపై ప్రధానంగా చంద్రబాబు చర్చించారని. పేదరిక నిర్మూలనపై విధివిధానాలు రూపొందిస్తామని విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

### త్వరలో జన్మభూమి 2 ప్రోగ్రాం అమలు

జన్మభుమి కార్యక్రమాలు తిరిగి ప్రారంభించాలని చంద్రబాబు నిర్ణయించారని.. జన్మభూమి2 గా ఈ కార్యక్రమానికి నామకరణం చేస్తున్నామని అచ్చెన్నాయుడు తెలిపారు. మొన్నటి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో సరిగ్గా దృష్టి పెడితే వైసీపీ గెలిచిన సీట్లలో మరో నాలుగు నుంచి ఐదు సీట్లు టీడీపీ గెలిచేదన్నారు. జన్మభూమి -2 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని మరో పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. వర్షాలతో ప్రాజెక్టులన్ని నిండుకుండలా ఉన్నాయి. ప్రాజెక్టులు నిండటంతో మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గుండె నీరు కారుతోంది. నామినేటెడ్ పోస్టులను అతి త్వరలో భర్తీ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇసుకలో అక్రమాలు సహించబోనని అధినేత మరోసారి హెచ్చరించారని తెలిపారు.

### దక్షిణాదికి అన్యాయంపై చర్చ

జనాభా నియంత్రణతో డీలిమిటేషన్‌లో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతోందన్న అంశంపైనా చర్చించామన్నారు. ఒక యూపీలో 140 పార్లమెంటు స్థానాలు వస్తే దక్షిణ భారతదేశంలో160 మాత్రమే ఉంటాయి. జనాభా తగ్గడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా తగ్గిపోతాయని సోమిరెడ్డి తెలిపారు. విశాఖ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరనే దానిపై మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలతో చంద్రబాబు మాట్లాడారు. అభ్యర్థిని ఒకటి, రెండు రోజుల్లో ఖరారు చేయనున్నారు.

# సుంకిశాల ప్రాజెక్టు పాపం బీఆర్ఎస్‌దే

– రిటైనింగ్ వాల్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు సుంకిశాల పాపం బీఆర్ఎస్‌దేనని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. నాసిరకమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందని తెలిపారు. కూలే గోడలు కట్టించి మరొకరిపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. తమ తప్పిదాలు, పాపాలను మరొకరిపై రుద్దేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 2021లో చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలిందని, సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారని భట్టి తెలిపారు.బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల ప్రాజెక్టు చేపట్టారని భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లోని టీజీ ఎస్పీడీసీఎల్ప్రధాన కార్యాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలడంపై విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. సుంకిశాల ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే చేపట్టారు. సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారు. నీళ్ల కోసమే కదా సాగర్కట్టింది. గత ప్రభుత్వ ప్రాజెక్టు డిజైన్లు ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో దీని ద్వారా అర్థమవుతోందన్నారు భట్టి విక్రమార్క. మీ(బీఆర్ఎస్) కట్టడాలు, మీ పాలన ఏ రకంగా ఉందో స్పష్టంగా అర్థమవుతోంది. సుంకిశాల ప్రాజెక్టు మేం కట్టింది కాదు, మా హయాంలో చేపట్టిన ప్రాజెక్టు కాదు. మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం మీ(బీఆర్ఎస్)కే చెందుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్ వ్యాఖ్యానించారు.తెలంగాణలో పెట్టుబడులకు కార్పొరేట్ పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా ఎదుగుతోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి వ్యవస్థను ఏర్పాటు చేశామనితెలిపారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1912కు తెలపాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించామని గుర్తు చేశారు. కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పారు. మరోవైపు, పదోన్నతుల విషయంలో ఉద్యోగులతో చర్చించాలని ఆదేశించామని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు.

# జీఎస్టీ కుంభకోణం కేసులో కీలక పరిణామం

సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం మేరకే మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ సహా నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ టాక్స్ అదనపు కమిషనర్ ఎస్వి కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఫ్లియాంటో టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులకు నోటీసులు అందించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

### ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చినట్టు గుర్తించిన సిఐడి

స్పెషల్ ఇనిషియేటివ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా సోమేశ్ కుమార్ సర్వీస్ టాక్స్ అధికారులు విశ్వేశ్వరరావు, శివరామ ప్రసాద్, శోభన్ బాబులకు ఆదేశాలు ఇచ్చినట్లు సిఐడి అధికారులు ఆధారాలను సేకరించినట్లు చెబుతున్నారు. కమర్షియల్ టాక్స్ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ డైరెక్టర్ రవి కనూరి అందించిన ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా దర్యాప్తును సిఐడి అధికారులు చేపట్టారు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సహా 75 కంపెనీలకు లబ్ధి చేసినట్లు ఆధారాలను సేకరించారు. ఈ కుంభకోణంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు 1000 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సిఐడి అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. సిఐడి దర్యాప్తు ముమ్మరం అయితే కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ కేసును సిఐడి అధికారులు ప్రత్యేకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ కేసుపై సీరియస్ గానే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఈ కేసు విషయంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లేలా చేశారని ప్రభుత్వం భావించిన నేపథ్యంలోనే దీనిపై విచారణ చేపట్టింది. వీలైనంత వేగంగా విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్న నేపథ్యంలో సిఐడి అధికారులు దూకుడు పెంచారు. కొద్దిరోజుల్లోనే నోటీసులు అందించి వారిని విచారించేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. సదరు అధికారులను విచారించిన తర్వాత కీలక అంశాలు బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు.

# అడవులను నరికి స్మగ్లింగ్ చేసేవారు హీరోలు

తర్వాత విలేకర్ల సమావేశంలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అల్లు అర్జున్, మెగా అభిమానుల మధ్య మరోసారి సోషల్ మీడియా వార్‌కు ఆజ్యం పోస్తున్నాయి. విలేకర్ల సమావేశంలో పవన్ సినిమాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. 40 ఏళ్ల క్రితం సినిమాల్లో హీరోలు అడవులను కాపాడేవారని పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే ఇప్పటి సినిమాల్లో హీరోలు అడవుల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. అలా పరిస్థితి మారిపోయిందంటూ పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కన్నడ సూపర్ స్టార్ రాజ్‌కుమార్ నటించిన గందదగుడి సినిమాను ప్రస్తావించిన పవన్ కళ్యాణ్ ఆ సినిమాలో హీరో అడవులను కాపాడుతారని పవన్ కళ్యాణ్ అన్నారు. కానీ ఇప్పుడు అడవులను నరికి స్మగ్లింగ్ చేసేవారు హీరోలు అంటూ పవన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.అయితే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాను ఉద్దేశించే పవవ్ కళ్యాణ్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. గత కొంతకాలంగా అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ అభిమానుల మధ్య రచ్చ నడుస్తోంది. అల్లు అర్జున్, పవన్ కళ్యాణ్ అభిమానుల మధ్య ఫ్యాన్ వార్ చాలా రోజుల నుంచి ఉన్నప్పటికీ 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అల్లు అర్జున్ చేసిన పనితో మరింత ఎక్కువైంది, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పోటీ చేశారు. అయితే శిల్పారవి స్నేహితుడు కావటంతో ఆయన ఇంటికి వెళ్లి మరీ అల్లు అర్జున్ మద్దతు తెలిపారు. అయితే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఉన్న సమయంలో అల్లు అర్జున్ వైసీపీ నేతకు మద్దతు ప్రకటించడం అప్పట్లో సంచలనం రేపింది. దీనిపై మెగా బ్రదర్ నాగబాబు కూడా ట్వీట్ చేయడంతో అల్లు అర్జున్, మెగా ఫ్యాన్స్ మధ్య సోషల్ మీడియా వేదికగా అప్పట్లో వార్ జరిగింది. ఇక అప్పటి నుంచి పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్ సైతం అంటీముట్టనట్టుగా ఉంటున్నారని సినీ వర్గాల్లో టాక్. అయితే మెగా ఫ్యామిలీ కలిసి కూర్చుంటే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయంటూ బన్నీ వాసు లాంటి మెగా ఫ్యామిలీ సన్నిహితులు అప్పడప్పుడూ చెప్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ బెంగళూరులో చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమా మొత్తం ఎర్రచందనం స్మగ్లింగ్ చుట్టూ నడుస్తోంది. త్వరలోనే పుష్ప 2 కూడా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటి సినిమాల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేసేవారే హీరోలు అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు ఈ సినిమా గురించేనంటూ నెట్టింట చర్చ నడుస్తోంది. మరి దీనిపై అల్లు, మెగా ఫ్యామిలీలు ఎలా స్పందిస్తాయనేదీ చూడాలి మరి.

# చరిత్ర సృష్టించిన భారత హాకీ జట్టు

మూడో క్వార్టర్‌లో మరో గోల్‌తో భారత్ 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే చివరి క్వార్టర్‌లో భారత డిఫెండర్లు రాణించడంతో స్పెయిన్‌కు మరో గోల్ చేసే అవకాశం దక్కలేదు.

### హెూరా హెూరీ పోరు

కాంస్య పతక పోరులో స్పెయిన్-భారత్ మధ్య మ్యాచ్ హెూరాహెూరీగా సాగింది. సగం సమయం ముగిసే సరికి ఇరు జట్లు 1-1తో నిలిచాయి. రెండో క్వార్టర్ మరో 30 సెకన్లలో ముగుస్తుందనగా పెనాల్టీ కార్నర్‌కు గోల్‌గా మలిచిన భారత్ స్పెయిన్ గోల్స్‌ను సమం చేసింది. ఆ తర్వాత కూడా అదే దూకుడు కొనసాగించిన భారత జట్టు వరుసగా స్పెయిన్ గోల్ పోస్ట్‌పై దాడులు చేసింది. స్పెయిన్ గోల్ కీపర్ భారత దాడులను సమర్థంగా అడ్డుకోగలిగాడు. చివరి క్వార్టర్‌లో గోల్‌ను సమం చేసేందుకు స్పెయిన్ వరుసగా దాడులు చేసినా భారత డిఫెండర్లు ఆ అవకాశం ఇవ్వలేదు.

### భారత ఆటగాళ్ల భావోద్వేగం

వరుసగా రెండో కాంస్య పతకం గెలవడంతో భారత ఆటగాళ్లు భావోద్వేగానికి గురయ్యారు. తన కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడిన ది గ్రేట్ ఆఫ్ వాల్ ఆప్ ఇండియా శ్రీజేష్ భావోద్వేగానికి గురయ్యాడు. విశ్వ క్రీడల్లో కాంస్య పతకంతో తన సుదీర్ఘ కెరీర్‌కు శ్రీజేష్ వీడ్కోలు పలికాడు. పతకం గెలిచిన తర్వాత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సహా భారత ఆటగాళ్లు భావోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు. భారత జట్టు సంబరాలతోపాటు మైదానంలోనూ భారత్ మాతా కీ జై అన్న నినాదాలు మార్మోగాయి.

### మళ్లీ స్వర్ణ యుగం దిశగా

అంతర్జాతీయ క్రీడా వేదికపై మరోసారి భారత హాకీ జట్టు సత్తా చాటింది. ధ్యాన్‌చంద్ యుగంలో వరుసగా బంగారు పతకాలు సాధించి సత్తా చాటిన భారత ఒలింపిక్ జట్టు ఆ తర్వాత గాడి తప్పింది. భారత్‌కు నాలుగు దశాబ్దాల పాటు అసలు ఒలింపిక్ పతకమే లేకుండా పోయింది. ఆ నిరీక్షణకు తెరదించుతూ 2021 టోక్యో ఒలింపిక్స్‌లో భారత జట్టు కాంస్య పతకంతో మెరిసింది. ఇప్పుడు పారిస్ ఒలింపిక్స్‌లోనూ కాంస్య పతకాన్ని సాధించి వరుసగా రెండో పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఇక భారత్ ఇదే జోరు కొనసాగిస్తే భారత్ స్వర్ణ యుగం మళ్లీ ఆరంభం కానుంది.

# ఎస్సీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలి

**- బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బీజేపీ ధర్నా**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బీజేపీ ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్‌ల పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ప్రజాగర్జన సభలో ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్వోకు మెమోరండం అందజేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా రూ. 12 లక్షలు ఇవ్వాలని, అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇందిరమ్మ పథకం ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతం పెంచాలని, ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, షెడ్యూల్ కులాల వారికి మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రూ. 750 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికై సబ్సిడీ రుణాలు కోసం రూ. 1000 కోట్లు కేటాయించాలని, అంతేకాకుండా ఎన్నికల సమయంలో 12 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాచుపల్లి మండల కార్యాలయంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ధర్నా నిర్వహించి అనంతరం అధికారులకు మెమోరాండం అందజేశారు.

ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ మన్నెం విజయలక్ష్మి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, కన్వీనర్ డాక్టర్ రాజు, మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, ఐటీ సెల్ కన్వీనర్ కళ్యాణ్ చక్రవర్తి, నిజాంపేట్, ప్రగతి నగర్, బాచుపల్లి అధ్యక్షులు బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు, జిల్లా నాయకులు రచ్చ చక్రధర్, రవియాదవ్, శేషారావు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు కాసాని నరసింహ ముదిరాజ్, బాచుపల్లి ప్రధాన కార్యదర్శులు శివ ప్రసాద్, అశోక్ నాయక్, ప్రగతి నగర్ ప్రధాన కార్యదర్శి మైలారం అశోక్, సాయి, కృష్ణారెడ్డి, సెల్ కన్వీనర్ సురేస్, ఎస్సీ మోర్చా బాచుపల్లి అధ్యక్షుడు దినేష్, సుధాకర్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, మదన్ గౌడ్, స్థానిక బిజెపి నాయకులు, యువకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆ కథ నాకోసమే రాసినట్లుగా ఉంది: తాప్సీ

హసీన్ దిల్‌రుబా'తో 2021లో విజయాన్ని అందుకున్నారు నటి తాప్సీ ఇప్పుడు దీనికి కొనసాగింపుగా తెరకెక్కిన 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' విడుదలకు సిద్ధంగా ఉంది. ఈనేపథ్యంలోనే తాప్సీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 'హసీన్ దిల్‌రుబా'లో హీరోయిన్ పాత్ర కోసం మొదట వేరే నటిని అనుకున్నారని చెప్పారు. అనుకోని కారణాల వల్ల ఆమె సినిమాలో నటించకపోవడంతో.. తాను ఆ ప్రాజెక్ట్‌లో భాగమయ్యానని చెప్పారు. తానొక విభిన్నమైన కథతో సినిమా చేయాలనుకుంటున్నానని దర్శకురాలు కనికా ధిల్లాన్ ఓసారి నాకు చెప్పారు. ఆ కథ వినేందుకు నేనెంతో ఆసక్తిగా ఉన్నానని ఆమెకు తెలియజేశా. అదే సమయంలో నేను వేరే సినిమా షూటింగ్‌లో బిజీ అయ్యా. ఆ షూట్ పూర్తయ్యేసరికి.. కనికా వేరే నటిని సంప్రదించినట్లు తెలిసింది. వారిద్దరి మధ్య ఒప్పందం కుదిరిందని త్వరలో ఆ సినిమా పట్టాలెక్కనున్నట్లు వార్తలు వచ్చాయి. కొన్ని నెలల తర్వాత కనికా ఫోన్ చేసి.. ఎందుకు? ఏమిటి? అని ప్రశ్నించకుండా స్క్రిప్ట్ నరేషన్ కోసం ఆఫీస్‌కు రమ్మని పిలిచింది. స్క్రిప్ట్ విన్న వెంటనే ఈ కథ నాకోసమే రాసినట్లు అనిపించింది. వెంటనే ఆ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పా' అని తాప్సీ చెప్పారు.

ఇందులో తాప్సీ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో యాక్ట్ చేశారు. 2021లో నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా సిద్ధమైన 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' ఆగస్టు 9న విడుదలకు సిద్ధంగా ఉంది. విక్రాంత్ మస్సే, సన్నీ కౌశల్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.

# మిస్టర్ బచ్చన్

## కొత్త ప్రపంచంలోకి వెళతారు

### - దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి




హరీశ్ శంకర్ దర్శకత్వంలో మాస్ హీరో రవితేజ నటించిన చిత్రం 'మిస్టర్ బచ్చన్' భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హరీశ్ శంకర్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమా విశేషాలను పంచుకుంటున్నారు. 'బాలీవుడ్ మూవీ 'రైడ్'కు రీమేక్‌గా 'మిస్టర్ బచ్చన్' తెరకెక్కినప్పటికీ ఒరిజినల్ కథకు దీనికీ పోలిక ఉండదు. 70 శాతం మార్పులు చేశాం. లవ్ స్టోరీ ప్రధానంగా దీన్ని తెరకెక్కించాం. కచ్చితంగా ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఓ కొత్త ప్రపంచంలోకి వెళ్తారు. హీరో చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాడు. పాటలు కలర్‌ఫుల్‌గా ఉంటాయి. డైలాగులు ఎప్పటికీ గుర్తుపెట్టుకునేలా ఉంటాయని చెప్పారు. ఇక పవన్ కల్యాణ్‌తో తీస్తోన్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' గురించి మాట్లాడుతూ ఆ సినిమా ప్రారంభించిన సమయంలో తనపై వచ్చిన ట్రోలింగ్‌పై స్పందించారు. 'తెరి' రీమేక్ (ఉస్తాద్ భగత్‌సింగ్) ఆపేయమని నన్ను ట్రోల్ చేస్తూ 2లక్షల 68వేల నెగెటివ్ ట్వీట్స్ వచ్చాయి. రికార్డు ఇది. ఏ దర్శకుడి మీద ఈ స్థాయిలో ట్రోలింగ్ ఎటాక్ జరగలేదు. అయినా నేను సినిమా తీయడం ఆపలేదు. ఆ టీజర్ విడుదలయ్యాక నన్ను ట్రోల్ చేసిన వాళ్లందరూ సారీ చెప్పారు' అని హరీశ్ శంకర్ అన్నారు. ఇక ఇటీవల తాను పవన్ కల్యాణ్‌ను కలిసినట్లు ఆయన వెల్లడించారు. సినిమాలు పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నారని.. త్వరలోనే దీని మిగిలిన షూటింగ్‌ను ప్రారంభిస్తామన్నారు.




## నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల

# నిశ్చితార్థం

## వివరాలు వెల్లడించిన తండ్రి నాగార్జున



టాలీవుడ్ హీరో నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను నటుడు నాగార్జున సోషల్‌మీడియాలో పంచుకున్నారు. నా తనయుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం ఈరోజు ఉదయం 9.42 గంటలకు జరిగింది. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం సంతోషంగా ఉంది. మా కుటుంబంలోకి ఆమెను సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. నూతన జంటకు నా అభినందనలు. వీరి జీవితం సంతోషం, ప్రేమతో నిండాలని కోరుకుంటున్నా 8.8.8 అనంతమైన ప్రేమకు నాంది అని నాగార్జున పేర్కొన్నారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందించారు. కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు. నాగచైతన్యకు గతంలో నటి సమంతతో పెళ్లయ్యాక కొంతకాలానికి వ్యక్తిగత కారణాల వల్ల వారిద్దరూ విడిపోయారు. చై-శోభిత ఎంతోకాలం నుంచి స్నేహితులుగా ఉన్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. శోభిత ధూళిపాళ్ల 2013లో ఫెమినా మిస్ ఇండియా టైటిల్ విన్నర్‌గా నిలిచారు. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. నాగచైతన్య 'తండేల్'తో బిజీగా ఉన్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో ఇది రూపొందుతోంది.

## హరిహరవీరమల్లులో

# అనుపమ్ ఖేర్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మరో అదనపు ఆకర్షణ తోడైంది. లెజెండరీ నటులలో ఒకరైన అనుపమ్ ఖేర్ హరి హర వీరమల్లు'లో భాగమయ్యారు. ఈ చిత్రంలో ఆయన అత్యంత విలువైన పాత్ర పోషిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారిగా లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్ తో తెరను పంచుకోబోతున్నారు. ఈ ఇద్దరు అగ్ర నటుల కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అభిమానులను ఎంతగానో అలరిస్తాయని నిర్మాతలు చెబుతున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రం జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతిని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలను తీసుకొని, సినిమాపై అంచనాలను పెంచే ప్రత్యేక టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రత్యేక టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో, రెట్టింపు ఉత్సాహంతో మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస ఈ చిత్రం యొక్క మిగిలిన భాగం చిత్రీకరణ పూర్తి చేయడం కోసం సాంకేతికత బృందంలో చేరారు. లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి మరియు వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ వంటి దిగ్గజాలు ఈ అద్భుత చిత్రం కోసం పని చేస్తున్నారు. ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే మిగిలిన భాగం చిత్రీకరణను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందం లొకేషన్ల వేటలో ఉంది. మరోవైపు నిర్మాణానంతర పనులు ప్రారంభించారు. వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. 'హరి హర వీరమల్లు పార్ట్-1: స్వార్డ్ లబ స్పిరిట్' త్వరలో విడుదల కానుంది. మరిన్ని వివరాలను నిర్మాతలు త్వరలో వెల్లడించనున్నారు.

# పవన్ అద్భుతాలు సృష్టిస్తారు

## నటి శ్రియ ఆసక్తికర కామెంట్స్



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ను ఉద్దేశించి నటి శ్రియ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాదులోని ఓ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆమె.. రానున్న రోజుల్లో పవన్‌కల్యాణ్ అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ అద్భుతమైన విజయం అందుకున్నారు. ఆయన విషయంలో నేనెంతో గర్వంగా ఉన్నా. మేమిద్దరం గతంలో 'బాలు' కోసం కలిసి వర్క్ చేశాం. ఆయన చాలా సైలెంట్‌గా ఉంటారు. శ్రమపడే మనస్తత్వం కలిగిన వ్యక్తి. ఆ సినిమాలోని ఓ పాట చిత్రీకరణ సమయంలో ఆయన కాలికి గాయమైంది. పాట షూట్ పూర్తయ్యేవరకూ ఆ విషయాన్ని ఎవరితోనూ చెప్పలేదు. ప్రజలకు మంచి చేయాలని ఎప్పుడూ తాపత్రయపడేవారు. ప్రజలు ఆయన్ని ఎన్నుకోవడం సంతోషంగా ఉంది. ఆయన అద్భుతాలు సృష్టిస్తారని నేను నమ్ముతున్నా అని శ్రియ తెలిపారు. చిరంజీవితో మరోసారి కలిసి వర్క్ చేయాలనుకుంటున్నానని చెప్పారు. ప్రస్తుతం తాను 'షో టైమ్' అనే కార్యక్రమం కోసం వర్క్ చేస్తున్నానని చెప్పారు. బాలీవుడ్‌లోనూ అవకాశాలు వస్తున్నాయ న్నారు. తెలుగులో తేజ సజ్జా మూవీ కోసం యాక్ట్ చేస్తున్నానన్నారు. సినిమాకు ఇప్పుడు భాషతో సంబంధం లేదని.. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు వీక్షిస్తున్నారని తెలిపారు. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లో ఏ చిత్ర పరిశ్రమ అంటే ఇష్టమని విలేకరి ప్రశ్నించగా.. ఇండియన్ సినిమా అని చెప్పడం తనకు ఇష్టమన్నారు.

## ఒకే ఫ్రేములో ముగ్గురు

# దిగ్గజ నటులు



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న అతికొద్ది మాలీవుడ్ నటుల్లో ఒకడు ఫహద్ ఫాసిల్. పుష్ప ది రైజ్ సినిమాతో తెలుగులో సూపర్ ఫేం సంపాదించాడు. ఈ క్రేజీ యాక్టర్ గురువారం పుట్టినరోజు జరుపుకుంటుండగా.. ఇండస్ట్రీ ప్రముఖులు, కోస్టార్లు, అభిమానులు శుభాకాంక్షలు తెలియ జేసారు. తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న వెట్టైయాన్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు ఫహద్ ఫాసిల్. షూటింగ్ సమయంలో భారతీయ సినిమా సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్, రజినీకాంత్‌తో ఫహద్ ఫాసిల్ కలిసి దిగిన స్టిల్ ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ముగ్గురు స్టార్ హీరోలను ఒకే ఫ్రేమ్‌లో చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. బర్త్ డే సందర్భంగా ఇప్పటికే వెట్టైయాన్ నుంచి ఫహద్ ఫాసిల్ లుక్ విడుదల చేయగా.. కాలేజ్ స్టూడెంట్‌లా బ్యాగ్ వేసుకొని హాయ్ చెప్తున్నట్టు ఉన్న పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. మరోవైపు పుష్ప ది రూల్ లుక్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది.జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్న వెట్టైయాన్ మూవీలో దుషారా విజయన్, రితికా సింగ్ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి ఇతర పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన వె÷-టటైయాన్ టైటిల్ టీజర్ నెట్టింట వైరల్ అవుతోంది.

# రక్తం తాగుతున్న పరీక్షలు

- అనుమతుల్లేకుండానే రక్త పరీక్ష కేంద్రాలు
- అర్హతలు లేకుండానే పరీక్షలు, డబ్బు గుంజుడే ప్రధానం
- ఒక ఆస్పత్రిలో ఒకలా, మరోచోట ఇంకోలా పొంతనలేని ఫలితాలు
- అవగాహన లేక ఆర్థికంగా నష్టపోతున్న బాధితులు
- డి ఎం హెచ్ ఓ ల పర్యవేక్షణ లేదు, పరిశీలన అంతకంటే లేదు
- విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ, లబోదిబోమంటున్న రోగులు
- చోద్యం చూస్తున్న అధికారులు కోట్లల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి

(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో 9394334646)





వైద్య వృత్తి వ్యాపారంగా మారుతోంది. రోగిని దోచుకోవడమే ధ్యేయంగా రక్త, మూత్ర, ఎక్స్రే పరీక్షలకు చేయించడం పరిపాటిగా మారింది. ఇక అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలసిన ల్యాబ్ల నిర్వాహకులు. తప్పుడు రిపోర్టులిస్తూ దోచేస్తున్నారు. రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.ల్యాబ్ల నివేదికల్లోని డొల్లతనం కనిపిస్తున్న పట్టించుకున నాధుడే లేకుండా పోయాడు.రక్త పరీక్షలకు గ్యారెంటీ లేకుండా పోతోంది.ఏదైనా జబ్బుతో అది చిన్నదైనా పెద్దదైనా ఆస్పత్రికి వెళ్లగానే కొందరు వైద్యులు మొదట ఇచ్చే షాక్ రక్త పరీక్షలు ఇందులో అంతగా ఏముందో గానీ వేలకి వేలు వదిలించుకోవాల్సిందే. అన్నీ బాగున్నా ఏదో ఒక సాకుతో వారం రోజులకు మందులు రాసి ఫీజు కోసం మళ్లీ రండని చెప్పడం కొందరు వైద్యులకు సాధారణమైంది. వారం తరువాత వచ్చినా కథ మొదటికే మళ్లీ పరీక్షలు హైదరాబాద్ నగరవ్యాప్తంగా జరుగుతున్న తంతు ఇదే. దీనికి ముగింపేమిటో ఎవరికీ అర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇక మరోవైపు అసలు రక్త పరీక్ష కేంద్రాలకు అనుమతులున్నాయా.? వాటిలో పనిచేసే వ్యక్తులు అర్హులేనా అన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి కానీ సమాధానం చెప్పే అధికారులు ఎవరూ లేరు పాలకులు అసలే లేరు. ప్రైవేటు ల్యాబ్లపై ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ, అజమాయిషీ లేకపోవడమే ఒక కారణంగా తెలుస్తుంటే అంతా లాలూచీ అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిన్న ఆరోగ్య సమస్య తలెత్తిన వైద్యులను సంప్రదించడం వెనువెంటనే రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేయించడం తప్పనిసరిగా మారుతోంది. దీనిని ఆసరాగా చేసుకొని హైదరాబాద్ వ్యాప్తంగా ల్యాబ్లు గల్లీకి రెండు వెలుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో సుమారు చిన్నా, పెద్ద ప్రైవేటు ఆసుపత్రులు కొన్ని వేయిల సంఖ్యలో ఉన్నాయి. కొన్ని ఆసుపత్రులకు అనుబందంగా ల్యాబ్లు నిర్వహిస్తుండగా మరికొన్నింటిని సొంతంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. అధిక శాతం ల్యాబ్లలో వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన నియమావళిని పాటించిన దాఖలాలు ఉండడం లేదు. అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ ల్యాబ్ల నిర్వాహకుల అక్రమాలు ఆగడం లేదు. దీంతో ప్రతీ నిత్యం రోగులు వేలల్లో ఫీజులు చెల్లిస్తూ ఆర్థిక దోపిడీకి గురవుతున్నారు.

### అనుమతితో కొన్ని...లేకుండా మరికొన్ని

హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్, కూకట్ పల్లి, ఏఎస్ రావు నగర్ , సోమాజిగూడ, నాంపల్లి, కోటి, ఉప్పల్,ప్రధాన మణికొండ కొండాపూర్ శేర్లింగంపల్లి మియాపూర్ తో పాటు ఇతర ప్రాంతాల్లో సైతం సుమారు కొన్ని వందలకు పైగా ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్లు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా రిజిస్ట్రేషన్ లేకుండానే నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్వ హిస్తున్న ఆసుపత్రుల సంఖ్య ఎక్కువగానే ఉంటుందన్న ఆరోపణలున్నాయి. అనుమతి పొందిన ఆసుపత్రులకు అనుబందంగా కొన్ని ల్యాబ్లు ఏర్పాటు చేసుకున్నారు. మరికొన్నింటిని ఆసుపత్రులకు సంబందం లేకుండా స్వతత్రంగా కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకొని యథేచ్ఛగా దందా నిర్వహిస్తున్నారు.

### అమలు కాని నిబంధనల నియమావళి

హైదరాబాద్ మహానగరంలో ల్యాబ్లలో ప్రభుత్వ నిబంధనలు అసలు అమలు కావడం లేదన్న ఆరోపణలున్నాయి. ల్యాబ్ను ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత అర్హతలు గల వైద్యులు తప్పనిసరిగా ఉండాలి. ప్రతీ ల్యాబ్ వైద్యుని పర్యవేక్షణలో నిర్వహించాలి. చిన్నపాటి ల్యాబ్ ఏర్పాటు చేయాలన్నా కనీసం ఎంబీబీఎస్ అర్హత గల వైద్యుడి పర్యవేక్షణ ఉండాలి. పెద్ద పెద్ద స్థాయిలో ల్యాబ్లు ఏర్పాటు చేయాలంటే ఫాథాలోజిస్టు, రేడియాల జిస్టు, మైక్రోబయోలాజిస్టు తదితర అర్హత గల వైద్యుడు ఉండాలి. వీరికి సహాయకులుగా ల్యాబ్ టెక్నీషియన్లు వ్యవహరించే వీలుంది. ల్యాబ్ నిర్వ హణకు డిప్లొమా, డిగ్రీ కోర్సు పూర్తి చేసిన వ్యక్తులు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. కాగా చాలా చోట్ల ప్రైవేటు ఆసుపత్రులకు అను బంధంగా పలు ల్యాబ్లు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత ఆసుపత్రి వైద్యుడి పేరిట ఇతర వ్యక్తులే నడుపుతున్నారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వ్యక్తులు మెడికల్ ల్యాబ్లు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. పలువురు వ్యక్తులు ఆసుపత్రులకు అనుబందంగా లేకుండా ల్యాబ్లు పూర్తిగా నిబంధనలకు వ్యతిరేకంగానే నిర్వహిస్తున్న డి ఎం హెచ్ ఓ లు దాడులు చేసి సీజ్ చేసిన సంఘటనలు లేకుండా పోయాయి. అధికారులు లక్షలలో జీతాలు తీసుకుంటూ ఏసీ గదులకే పరిమితం అయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి.

### మామూళ్లు తీసుకొని చోద్యం చూస్తున్న అధికారులు

హైదరాబాద్ మహానగరంలో నిబంధనలు పట్టించుకోకుండా ఎక్కడ పడి తే అక్కడా ఇరుకుగదుల్లో ల్యాబ్లు నిర్వహిస్తున్నప్పటికీ నెల నెల మామూళ్లు తీసుకొని అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రైవేటు ల్యాబ్లలో పరీక్ష ఫీజులు తెలియజేసే బోర్డులు కూడా ప్రదర్శించడం లేదు. ఒకవేళ ప్రదర్శించినప్పటికీ బోర్డుపై ఒక డాక్టర్ పేరుం టే పరీక్షలు మాత్రం ఇతర అర్హతలు లేని వ్యక్తులు చేస్తున్నారు. కొన్ని ల్యా బ్లలో బోర్డులపై అసలు ఏ డాక్టర్ పరీక్ష సేవలు అందిస్తారో కూడా వివరాలు ఉండడం లేదంటే అతిశయోక్తి కాదు. సరిపడా పర్నిచర్, తాగు నీ రు, మూత్రశాల, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలం తదితర కనీస సౌకర్యాలు కూడా లేని ఆసుపత్రులు, ఇతర ప్రాంతాల్లో విచ్చలవిడిగా ల్యాబ్లు నిర్వహిస్తున్నారు. ఇవి కార్పొరేట్ స్థాయి ఫీజులను వసూలు చేస్తున్నాయి. రోగులకు ఇస్తున్న వివిధ ల్యాబ్ టెస్ట్లకు సంబంధించి సరియైన బిల్లులు ఇవ్వడం లేదు.

### మెడికల్ ల్యాబ్ల అక్రమ దందా

హైదరాబాద్ మహానగరంలో కొన్ని వెయ్యిలలో ల్యాబ్లు ఉన్నాయి. వీటిలో చాలా ల్యాబ్లకు అసలు అనుమతులే లేవని ఆరోపణలు ఉన్నాయి. అర్హత లేని వారు అనధికారికంగా ల్యాబ్లు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రజలు అంటున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు, అనధికారిక మెడికల్ ల్యాబ్లు, డయోగ్న స్టిక్ సెంటర్లలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. కమిషన్ల కోసం అవసరం ఉన్న లేకున్నా టెస్ట్లను వైద్యులు సూచించడంతో అందినంతా దండుకుంటున్నాయి. చిన్నపాటి పరీక్షలకు కూడా వందలు, వేలల్లో ఫీజులు లాగుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే పరీక్షలు చేయించుకుంటే మీకే మంచిదని వైద్యులు ఉచిత సలహాలు ఇస్తున్నట్లు నటించి రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఎన్ని ని బంధనలు విధించినా వీరి దోపిడి సాగుతూనే ఉంది. వైద్యులకు కమీషన్లు ముట్టజెప్పుతూ అక్రమంగా దందా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి



### డాక్టర్లకు లక్షలలో కమిషన్లు

ప్రభుత్వ నిర్లక్ష్యంతో అక్రమంగా, అర్హత లేకున్నా మెడికల్ ల్యాబ్లను నిర్వహిస్తూ దందా కొనసాగిస్తున్నారు. పలువురు ఆర్ఎంపీ, పీఎంపీ, రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్లతో ల్యాబ్ల నిర్వాహకులు కుమ్ముకై అక్రమ దందాను నడుపుతున్నారు. ల్యాబ్ పరీక్షలకు పంపిస్తున్న డాక్టర్లకు ఒక్కొక్క ల్యాబ్ నుండి దాదాపుగా 50 శాతం నుంచి 60 శాతం వరకు భారీ మొత్తంలో కమీషన్లు ముట్టజెప్పుతున్నారు. ప్రతీ నిత్యం వందల సంఖ్యలో అనుమతి లేని మెడికల్ ల్యాబ్లలో వైద్య పరీక్షలు జరుగుతున్నాయి. ఒక్కో రకమైన పరీక్షకు ఒక్కో రకంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. పలువురు వైద్యులు సైతం అవసరం లేకున్నప్పటికీ రోగులను ల్యాబ్ పరీక్షలకు పంపుతూ భారీగా కమీషన్లు దండుకుంటున్నారు. మరోవైపు అధికారులు సైతం బాధ్యతారాహిత్యంతో నామమాత్రం గా పర్యవేక్షణ జరుపుతుండడంతో అక్రమార్కులు ఆడిందే ఆట పాడింది పాటగా తయారైంది పరిస్థితి. ఇటీవల వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధుల నిర్ధారణ పేరిట మెడికల్ ల్యాబ్ పరీక్షలు చేయించి డబ్బులు దండుకోవడం పరిపాటిగా మారిందన్న అభిప్రా యాలున్నాయి. ఇప్పటికైనా ఆరోగ్య శాఖ మంత్రి డి ఎం హెచ్ ఓ లు, ఉన్నతాధికారులు దృష్టి సారించి మెడికల్ ల్యాబ్లలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, దోపిడిని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## హరీష్ రావును కలిసిన జీవో 33 బాధిత విద్యార్థుల పెరెంట్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎంబిబిఎస్, బిడిఎస్ ప్రవేశాలకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జో.వో 33 బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు మాజీ మంత్రి హరీష్ రావును కలిసారు. ప్రభుత్వ అనాలోచితంగా తెచ్చిన జీవో వల్ల తమ పిల్లలు వైద్య విద్య చదివే అవకాశాలు కొల్పోతున్నట్లు హైదరాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేసారు. నాలుగేళ్ల నిబంధన వల్ల తెలంగాణలో పుట్టిన పిల్లలు తెలంగాణలో నాన్ లోకల్ కావడం బాధగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల స్వరాష్ట్రంలో తెలంగాణ బిడ్డలు ఎంబీబీఎస్, బిడీఎస్ చదివే అవకాశం కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. న్యాయం జరిగేలా చూడాలని, ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని హరీష్ రావును కోరారు. తెలంగాణ విద్యార్థులకు తీవ్ర నష్టం చేసే జి.వో 33 పై పోరాటం చేస్తామని మాజీ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా న్యాయ పోరాటానికి సైతం వెనకాడబోమని స్పష్టం చేసారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చెందవద్దని, ఈ విషయంలో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మన పిల్లలకు అడ్మిషన్ల కోసం స్థానికతను నిర్ధారించుకోడానికి కొత్త సమగ్ర విధానం రూపొందించాలన్నారు. చీఫ్ సెక్రటరీ, ఇతర ఉన్నతాధికారులతో ఒక హై లెవెల్ కమిటీ వేసి తెలంగాణ విద్యార్థులకు అడ్మిషన్స్ విషయంలో అన్యాయం జరగకుండా చూడాలని మరొకసారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్ చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్లోని జలసౌధలో అధికారులతో కలిసి ఆయన నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ ను ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ,సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, డిప్యూటీ ఈఎన్సీ శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యదినోత్సవం రోజు గోల్కొండ కోటలో సీఎం రేవంత్ జెండా ఎగరేశాక హెలికాప్టర్ ద్వారా నేరుగా ఖమ్మం జిల్లా వైరాకు ముఖ్యమంత్రి చేరుకుంటారని ఉత్తమ్ తెలిపారు. అక్కడే భోజనాలు చేసి వైరాలో జరగనున్న భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారని అన్నారు. అంతకుముందే సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్లను రేవంత్ ప్రారంభిస్తారని చెప్పారు. కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు చెప్పారు. ఉమ్మడి ఖమ్మం రైతుల కల త్వరలో నెరవేరబోతోందని ఆయన స్పష్టం చేశారు.

### లక్షల సంఖ్యలో రైతులతో సభ..

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన ఆగస్టు 15న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ సీఎం రేవంత్రెడ్డి చేతులమీదుగా సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్లను జాతికి అంకితం చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా వైరాలో లక్ష మంది రైతులతో బహిరంగ నిర్వహిస్తామని తెలిపారు. సభా స్థలాన్ని ఖమ్మం కలెక్టర్ ముజ్మమిల్ఖాన్, ఖమ్మం సీపీ సునీల్దత్ తదితరులతో కలిసి ఆయన ఇటీవల పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు చరిత్రలోనే తొలిసారిగా ఆగస్టు 5న సాగర్ జలాలను విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఒకవైపు కృష్ణా జలాలు, మరోవైపు గోదావరి జలాలు వైరా రిజర్వాయర్ సహా ఖమ్మం జిల్లాలో ఆగస్టు 15 నాటికి ప్రవహించనున్నాయని తెలిపారు. అలాగే రైతు రుణమాఫీకి సంబంధించి కూడా సీఎం రేవంత్రెడ్డి వైరా సభలో స్పష్టమైన ప్రకటన చేస్తారని చెప్పారు. ఆగస్టు 15న రైతు దినోత్సవంగా జరుపుకోబోతున్నామని వెల్లడించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సొంత ప్రాంతంలో సీఎం బహిరంగ సభ నిర్వహించేందుకు ఆయన కూడా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## ప్రైవేటు చెత్త సేకరణ వాహనాల దందాలో.. ఎన్ఎంసీ 25వ డివిజన్ కార్పొరేటర్, శానిటేషన్ ఈఈ చేతివాటం..?

- మున్సిపల్ శానిటేషన్ అధికారులతో కార్పొరేటర్ కుమ్మక్కు..?
- మున్సిపల్ చెత్త వాహనం గురించి అధికారులను అడిగితే
- తనపై వాగ్వాదానికి దిగిన 25వ డివిజన్ కార్పొరేటర్ భర్త
-20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్




**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్లో చెత్త సేకరించే ప్రైవేటు వాహనాల దందాలో స్థానిక కార్పొరేటర్ జె. లక్ష్మీ కుమారి మున్సిపల్ శానిటేషన్ విభాగం ఇఇ సుకృతరెడ్డి, అధికారులు కుమ్మక్కై చెత్త సేకరణ వాహనదారుల నుండి రూ. 3 లక్షలు వరకు ముడుపులు వసూలు చేస్తున్నారని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ వాంకుడోత్ బాలాజీనాయక్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ గతంలో 25వ డివిజన్లో మున్సిపల్కు సంబంధించిన చెత్త ట్రాక్టర్ వాహనం చెత్తను సేకరించేదని, స్థానిక కార్పొరేటర్ లక్ష్మీకుమారి కావాలనే అధికారులతో కలిసి మున్సిపల్ వాహనం రద్దు చేయించి ప్రైవేటు చెత్త సేకరణ వాహనంను ఏర్పాటు చేసి వారి వద్ద నుండి దర్జాగా ముడుపులు అందుకుంటూ ఎవరి వాటాలు వారు పంచుకుంటున్నారని బాలాజీ నాయక్ ఆరోపించారు. 25వ డివిజన్లో గత కొద్ది రోజులుగా మున్సిపల్ చెత్త సేకరణ ట్రాక్టర్ వాహనం రావడం లేదని, దీంతో ప్రైవేటు చెత్త సేకరణ వాహనదారులు సరిగా విధులు నిర్వహించకపోవడంతో తాను సాధారణ పౌరుడిగా శానిటేషన్ అధికారులకు, స్థానిక కార్పొరేటర్కు ఫోన్ చేసి విషయం తెలుసుకునే ప్రయత్నం చేశానని, అంతమాత్రానికే స్థానిక కార్పొరేటర్ లక్ష్మీ కుమారి భర్త మల్లికార్జున్ అకస్మాత్తుగా తన వద్దకు వచ్చి తనపై తీవ్ర వాగ్వాదానికి దిగాడని, చెత్త



సేకరణ బండి విషయంలో అడగడానికి నీవెవరంటూ ఇష్టం వచ్చిన రీతిలో దౌర్జన్యంగా వాగ్వాదం చేశాడని, కనీసం తాను కార్పొరేటర్ అనే మర్యాద లేకుండా తనపై దుర్భాషలాడటం సరికాదని కార్పొరేటర్ బాలాజీనాయక్ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. వెంటనే నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ స్పందించి 25వ డివిజన్లో ప్రైవేటు చెత్త సేకరణ వాహనం ముడుపుల విషయంలో స్థానిక కార్పొరేటర్ లక్ష్మీకుమారిపై, మున్సిపల్ శానిటేషన్ ఈఈ సుకృతరెడ్డిపై, సంబంధిత అధికారులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులతో కలిసి కోరుతున్నట్లు తెలిపారు. లేనట్లైతే పైస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తానని కార్పొరేటర్ బాలాజీ నాయక్ పత్రికాముఖంగా హెచ్చరించారు. గతంలో కూడా ఓ చెత్త సేకరణ వాహనం డ్రైవర్ తన వద్ద నుండి అధికారులు డబ్బులు లాగి ఇబ్బందులకు గురి చేయడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో చెత్త సేకరణ వాహనాల దందా ఇంత పెద్ద ఎత్తున జరుగుతుందంటే శానిటేషన్ అధికారులు, స్థానిక కార్పొరేటర్ల చేతివాటం ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుందని, కౌన్సిల్లో తీర్మానం లేకుండా ప్రైవేటు చెత్త వాహనాలకు ఏవిధంగా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. చెత్త సేకరణ వాహనాలకు సంబంధించి ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణల విషయమై శానిటేషన్ ఇఇ సుకృతరెడ్డిని ప్రజా ప్రశ్న ప్రతినిధి వివరణ కోరగా తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఆధారాలుంటే చూపాలని, కావాలనే తనపై సదరు కార్పొరేటర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588